بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 8

సంచిక : 23

వార్షిక చందా 600/-రూ॥

08 జూన్ 2023 క్రీ, శ. 18 జుల్ ఖాయిదా 1444 హి,ఖ. 08 ఎహ్సాన్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاعۡلَمُوۡۤا اَنَّمَاۤ اَمۡوَالُکُمۡ
وَاَوۡلَادُکُمۡ فِتۡنَۃٌ ۙ
وَّاَنَّ اللّٰہَ عِنۡدَہٗۤ اَجۡرٌ عَظِیۡمٌ

అనువాదం: మీ ధనరాశులు, మీ సంతానము కేవలం ఒక పరీక్ష మాత్రమే. అల్లాహ్ వద్ద ఒక గొప్ప ప్రతిఫలమున్నదని తెలుసుకొనుడు.

(అన్‌ఫాల్ : 29).

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత భవిష్యవాణీల ద్వారములు ప్రళయ దినము వరకు మూసివేయబడినవి......ప్రవక్తుత్వ కిటికీలన్ని మూసివేయబడినవి. కాని సత్య జీవితము అనగా ప్రవక్తలో లీనమగు ఒక కిటికీ తెరిచియున్నది.**

మన జమాఅత్‌లోని కొందరికి మా ప్రకటన, నిదర్శనములు పూర్తిగా తెలియవు. పుస్తకములను శ్రద్ధగా తిలకించే అవకాశము కూడ వారికి లభించలేదు. వారొక చెప్పుకోదగ్గ సమయము వరకు మా సహవాసములో యుండి తమ అవగాహనను పూర్తి చేసుకోలేదు. కనుక వారు కొందరు వ్యతిరేకుల ద్వారా ఒక విమర్శకు వాస్తవ విరుద్ధమైన సమాధానమిత్తురు. అందుకే సత్యవంతులైనను వారికి అవమానము ఎదురగుచుండును. గత కొద్ది రోజుల క్రితం ఒక వ్యతిరేకి విమర్శించుచు ఒక సభ్యునితో మీరు బైఅత్ చేసిన వ్యక్తి సందేశహరుడను, ప్రవక్తనని ప్రకటించినాడని అనెను. ఇది సరికాదని ఖరాఖండిగా సమాధానమివ్వబడెను. వాస్తవానికి ఇటువంటి సమాధానము సరియైనది కాదు. అల్లాహ్ తరపున నాపై అవతరించుచున్న పవిత్ర సువార్తవాణిలో ఒక్క సారి కాదు వందల సార్లు ప్రవక్త, అవతారపురుషుడు, సందేశహరుడు అనే పదములున్నవను విషయము సత్యము. ఇటువంటి పదములు లేవు అను సమాధానము ఎట్లు సరియైనది అగును. ఇప్పుడు గతము కంటే స్పష్టముగా, ఖచ్చితముగా ఈ పదములు యున్నవి. 22 సంవత్సరముల క్రితము ప్రచురితమైన బరాహీనె అహ్మదియ్యలో ఈ పదములు తక్కువేమి లేవు. బరాహీనె అహ్మదియ్యలో ప్రచురితమైన దైవ వాక్కులలోని ఒక దైవవాణి ఇట్లు గలదు. (బరాహీనె అహ్మదియ్యా పుట 498 దర్శించుము) ఇందులో నన్ను స్పష్టముగా ప్రవక్త అని సంబోధించబడెను. మరల ఈ పుస్తకములోనే నా గురించి ఈ దైవవాణి గలదు. جَرِیُّ اللّٰہِ فِیۡ حُلَلِ الۡاَنۡبِیَآءِ అనగా సందేశహరుల రూపంలో అల్లాహ్ ప్రవక్త. (బరాహీనె అహ్మదియ్యా పుట 504 దర్శించుము) మరల ఇదే పుస్తకములో ఈ సంభాషణకు సమీపములోనే ఈ దైవవాణి కూడ యున్నది ఈ దైవవాణిలో నా పేరు ముహమ్మద్, రసూల్ అని తెలుపబడెను. బరాహీన్ పుట 557లో ఈ దైవవాణి కూడ యున్నది. "ప్రపంచమునకు ఒక హెచ్చరించు వ్యక్తి వచ్చెను". దీనిని "ప్రపంచమునకు ఒక ప్రవక్త వచ్చెను". అని కూడ చదువబడెను. ఇటులనే బరాహీనె అహ్మదియ్యలో అనేక చోట్ల నన్ను ప్రవక్త అను పదముతో సంబోధించబడెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున మరో సందేశహరుడు ఎట్లు రాగలడను ప్రశ్న తలెత్తవచ్చును. దీని సమాధానము ఇట్లు గలదు. అటులైనచో ఎటువంటి పాత లేదా క్రొత్త సందేశహరుడు రాలేడు. కనుక మీరెలా హజ్రత్ ఈసా అలైహిస్సలాంను చివరి కాలములో అవతరింపజేయుదురు. పైపెచ్చు వారిని సందేశహరునిగా నమ్ముదురు. 40 సంవత్సరముల వరకు ప్రవక్తుత్వ వాణి కొనసాగి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలమును మించునని మీ విశ్వాసము. నిస్సందేహముగా ఇటువంటి విశ్వాసము పాపమే. ఈ విశ్వాసము పూర్తిగా అసత్యమని సూక్తి , హదీసు సాక్ష్యమిచ్చుచున్నది. కాని మేము ఇటువంటి విశ్వాసములకు పూర్తిగా విరుద్ధము. మేము ఈ సూక్తి ని సత్యమైనదని పూర్తిగా విశ్వసింతుము. ఈ సూక్తిలో ఒక భవిష్యవాణి యున్నది. అది మా వ్యతిరేకులకు తెలియదు....... . ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత భవిష్యవాణీల ద్వారములు ప్రళయ దినము వరకు మూసివేయబడినవి. ఒక హిందువు, యూదుడు, క్రైస్తవుడు లేదా నామమాత్రపు ముస్లిం సందేశహరుడు అను పదమును తన కొరకు నిరూపించే అవకాశము లేదు. ప్రవక్తుత్వ కిటికీలన్ని మూసివేయబడినవి. కాని సత్య జీవితము అనగా ప్రవక్తలో లీనమగు ఒక కిటికీ తెరిచియున్నది. ఈ కిటికీ ద్వారము నుండి అల్లాహ్ వద్దకు వచ్చు వ్యక్తి అదే ప్రవక్తుత్వ దుప్పటి అనగా ముహమ్మదీయ ప్రవక్తుత్వ దుప్పటి ధరింపబడును. అందుకే అతను సందేశహరుడగుట విచిత్రము కాదు. ఎందుకనగా అతడు స్వయముగా కాక సందేశహరుని చెలిమ నుండి తన కొరకు కాక అతని వైభమునకు పొందును. అందుకే ఆకాశమున అతని పేరు ముహమ్మద్, అహ్మద్ అగును. దీని భావమేమనగా ఛాయ రూపంలో అయినా ముహమ్మద్ ప్రవక్తుత్వము మరొకరికి కాక ముహమ్మద్‌కే లభించెను. ....... నా ప్రవక్తుత్వము నా ఆత్మ వలన కాక ముహమ్మద్, అహ్మద్ వలన గలదు. ప్రవక్తలో లీనమైనందుకు నాకీ నామము లభించినది. అందుకే ఖాతమున్నబియ్యీన్ భావములో తేడా రాలేదు. కాని ఈసా అలైహిస్సలాం అవతరించడంతో తప్పక తేడా వచ్చును. నిఘంటువు ప్రకారము అల్లాహ్ నుండి ఒక విషయము తెలుసుకొని పరోక్ష వార్తనందించు వ్యక్తి సందేశహరుడను విషయము కూడ గుర్తుంచుకోవలెను. ఎక్కడెక్కడ ఈ అర్థము వచ్చునో అక్కడక్కడ సందేశహరుడను పదము కూడ వినియోగించవచ్చును. సందేశహరుడు ప్రవక్త కావలెనను నిబంధన గలదు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ్ రజియాల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిఇలా విన్నవించుకున్నాడు. ప్రజలలో నేను ఎవరితో ఎక్కువగా మంచిగా వ్యవహరించాలి? . అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ తల్లి అని తెలిపారు. ఆ తరువాత ఎవరు? అని ఆ వ్యక్తి మరల అడిగినాడు. హుజూర్ (స) మీ తల్లి అని మరల సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి ఆ తరువాత ఎవరు? అని మరల అడిగాడు. అప్పుడు కూడ హుజూర్ (స) మీ తల్లి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత అతడు నాలుగవ సారి ఎవరు? అని అడిగాడు అప్పుడు హుజూర్ (స) నీ తల్లి తరువాత నీ తండ్రితోనే నీవు ఎక్కువ మంచిగా వ్యవహరించాలి. ఆ తరువాత సమీప బంధువులు అని తెలిపారు.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అతని ముక్కు మట్టిలో కలియును గాకా! అతని ముక్కు మట్టిలో కలియును గాకా!. ( ఈ పదాలను హుజూర్ (స) గారు మూడు సార్లు పలికారు) అనగా ఆ వ్యక్తి దురదృష్ట వంతుడు, తప్పుచేయబడినవాడు. అప్పుడు ప్రజలు హుజూర్ ఆ వ్యక్తి ఎవరు? అని అడిగారు. అందుకు హుజూర్ (స) వృద్ధాప్యపు తల్లిదండ్రుల సేవ చేసి స్వర్గంను పొందని వ్యక్తి అని సమాధానం ఇచ్చారు.


ఈ సంచికలో ...........

1) 24 ఫిబ్రవరి 2023 నాటి జుమా ప్రసంగం ..........3 పేజిలో.

2) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.....2లో



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

**ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర**
**(శత్రువులతో వారి సత్‌ప్రవర్తన ప్రత్యేకంగా ప్రవక్త అవమానితులతో)**

(అల్ ఖలమ్:5) నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావముపై నున్న వాడవు.
(అల్ అన్బియా : 108) మేము నిన్ను యావత్ జగత్తునకు దయాసాగరునిగా పంపితిమి.
(అల్ మాయిదహ్: 68) అల్లాహ్ నిన్ను మనుజుల నుండి కాపాడును.

ہم ہوئے خیر امم تجھ سے ہی اے خیر رُسل تیرے بڑھنے سے قدم آگے بڑھایا ہم نے

మేము నీ వల్లనే ఉత్తమ సమాజమైనాము. నీవు ముందుకెళ్ళడంతో మేము ముందడుగు వేసినాము.

శ్రీ॥ సభాధ్యక్షులు! గౌ॥ శ్రోతాలారా! నా ఉపన్యాస శీర్షిక "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర (శత్రువులతో వారి సత్‌ప్రవర్తన ప్రత్యేకంగా ప్రవక్త అవమానితులతో)".

నేటి యుగంలో ఇస్లాం వ్యతిరేకుల తరపున ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు సాధారణ ప్రజల హృదయములలో దాని పట్ల ద్వేషము పుట్టించుటకు ఉపయోగించబడుచున్న కుట్రలలో ఒకటి ఇస్లాం శత్రువులు ఇస్లాం స్థాపకులైన సయ్యద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఏదేని పుస్తకము ముద్రించుచున్నారు. అశాంతిని కలిగించు చిత్రములు, చిత్రపటములు ప్రచురించుచున్నారు. దీనిపై కొందరు అవివేకులైన, విద్యారహితులైన ముస్లిములు ప్రతిస్పందనగా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహింతురు. పుస్తక రచయిత, కార్టూన్, చిత్ర పటమును ముద్రించువారిని దూషింతురు, ద్వేషింతురు. కొందరు కఠినత్వములో హద్దులు దాటి కార్టూన్ ముద్రించువారిని హతమార్చుదురు. కొన్ని ముస్లిం ప్రభుత్వములలో "ప్రవక్త అవమానము"నకు హత్యను శిక్షగా నిర్ణయించిరి. ఈ హత్యతో ఇస్లాం వ్యతిరేకులకు ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు మరో సాకు లభించును. ఇలా ఇస్లాంను వారు తీవ్ర అపనిందకు గురిచేయుదురు. ఇస్లాం, ఇస్లాం స్థాపికులకు వ్యతిరేకంగా ద్వేషము కలిగించుటకు ఎలాంటి అవకాశమును వీడరు.

ఇటువంటి సంఘటనలు గతములో కూడ సంభవించినవి. కాని అప్పుడు వాటి వ్యాప్తి చాలా పరిమితమై యుండెను. కాని నేడు ప్రచార సాధనాలు ఇటువంటి సంఘటనలను ఎంత వ్యాపింపజేయుననగా సాధరణ ప్రజలు ఇస్లాంను ఒక క్రూర ధర్మముగా భావింతురు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అవహేళనకు గురిచేసినవారు ప్రతి కాలములో యున్నరను విషయము అందరికి తెలిసినదే. తుదకు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలంలో కూడ యుండిరి. కాని గమనించదగ్గ, అర్థము చేసుకోవలసిన విషయమేమగనా ఇటువంటి ప్రవక్త అవమానితులతో స్వయముగా సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత వ్యవహారము ఎట్లుండెను. ఇటువంటి సున్నితమైన, మనోభావాల సమస్యలో ముస్లిములు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమునే పాటించవలెను. ఎందుకనగా ఇందులోనే ఇస్లాం బోధనల, ప్రవర్తనల విజయము గలదు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనుద్దేశించి ఇట్లనెను.

وَاِنَّكَ لَعَلٰى خُلُقٍ عَظِيْمٍ

(అల్ ఖలమ్:5) నిశ్చయముగా నీవు చాలా గొప్ప స్వభావముపై నున్న వాడవు.

وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا رَحْمَةً لِّلْعٰلَمِيْنَ

(అల్ అన్బియా : 108) మేము నిన్ను యావత్ జగత్తునకు దయాసాగరునిగా పంపితిమి.

وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ

(అల్ మాయిదహ్: 68) అల్లాహ్ నిన్ను మనుజుల నుండి కాపాడును.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా గొప్ప స్వభావముపై నున్నారని మొదటి సూక్తిలో తెలుపబడెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సున్నితమైన సందర్భమున గొప్ప ప్రవర్తనలను బహిర్గతపరచినట్లు వారి పవిత్ర జీవితము సాక్షిగా యున్నది. పరిస్థితుల ప్రతి సమయమున స్వపక్షం, ప్రతి పక్షం వారు వారి గొప్ప ప్రవర్తనలనే చూచినారు. కొన్ని ఉదాహరణలను ప్రస్తావింతును.

1. విశ్వాసుల తల్లి హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి. సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు కొందరు యూదులు వచ్చిరి. వారు "అస్సలాము అలైకుమ్" అనే బదులు "అస్సాము అలైక యా అబల్‌ఖాసిమి" అనగా (నవూజుబిల్లాహ్) నీపై శాపము పడుగాక! అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానముగా కేవలం "అలైకుమ్" అనిరి. (అనగా మీరు నాతో అన్నదే మీ పై పడుగాక!) హజ్రత్ ఆయిషా (రజి) ఆ యూదులనుద్దేశించి "అలైకుముస్సాముజ్జామ్ము" అనగా మీపైనే శాపము పడుగాక! మీరే అవమానపడుదురు గాక! అనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషానుద్దేశించి ఇట్లనిరి. "యా ఆయిషా లా తకూని ఫాహిషతు" అనగా నీవు కఠినముగా సంభాషించకుము. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. హుజూర్! యూదులు ఏమన్నారో మీరు వినలేదా! అవును విన్నాను, కాని నేనేమన్నానో నీవు వినలేదా? "ఖుల్‌తు అలైకుమ్" మీరన్నదే మీపై పడుగాక! అని నేనన్నానని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషాతో ఇట్లనిరి. "యా ఆయిషత ! ఇన్నల్లాహ యుహిబ్బుర్రిఫ్ఖ ఫిల్ అమ్రి కుల్లిహి" అనగా ఓ ఆయిషా! నిశ్చయముగా అల్లాహ్ తఆలా ప్రతి విషయంలో మెత్తదనమును ఇష్టపడును. *(సహీ ముస్లిం-కితాబుస్సలాం)*

హజ్రత్ ముస్లిహ్ (రజి) ఈ హదీసు గురించి ఇట్లనిరి. "రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవమానకర, మూర్ఖత్వ మాటలను వినియోగించే అలవాటు యూదులకుండేదని దీనితో తెలియును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము, అగౌరవమే వారి ఉద్దేశముండెను."

*(తఫ్సీరె కబీర్ సంపుటి 2 పుట 90)*

గౌ॥ శ్రో॥ ఇస్లాం వ్యతిరేకులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారి పవిత్ర కాలములో అవమానించేవారని ఈ హదీసు ద్వారా తెలియును. కాని వారు ప్రతి సందర్భమున గొప్ప ప్రవర్తన చూపిరి. మదీనాలో వారు అధికారులై యుండిరి. వారు కోరినచో ఇలా అవమానపరచేవారిని హత్య చేయించేవారు. లేదా మరో శిక్ష విధించేవారు. కాని వారలా చేయలేదు. అల్లాహ్ తఆలా దూషించేవారిని ఇష్టపడదని హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ (రజి) ద్వారా ప్రపంచము యున్నంత వరకు ముస్లిములకు బోధించెను. కనుక ఒక ముస్లిం దూషించకూడదు. దూషణ అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదు.

గౌ॥ శ్రో॥ మదీనాలో ప్రవక్త పట్ల అందరికంటే పెద్ద అవమానితుడు అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ దాంబికుల నాయకుడు యుండును. ఇతడు మదీనాలోని ఖజ్‌రజ్ తెగకు చెందిన వ్యక్తి. ఇతడు బాహ్యముగా ముస్లిం అయినను అంతర్గతంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బద్ధ శత్రువుగా యుండెను. ముస్లిములను పరస్పరము జగడమాడించుట, వారికి నష్టము కలిగించుటలో ఎలాంటి అవకాశమును వృధా చేయకపోయేది. రహస్యముగా కుట్రలు పన్నుట ఇతని అలవాటు. ముస్తలఖ్ యుద్ధము సమయమున సయ్యద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇతనే ఇట్లు ప్రకటించెను. لَئِنْ رَّجَعْنَآ اِلَى الْمَدِيْنَةِ لَيُخْرِجَنَّ الْاَعَزُّ مِنْهَا الْاَذَلَّ (అల్ మునాఫిఖూన్:9) అనగా మదీనా తిరిగి చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి అత్యంత హీనమైన వ్యక్తిని తీసివేయును. గౌరవనీయ వ్యక్తి అని తన గురించి అనెను. (అల్‌ఇయాజ్ బిల్లాహ్) హీనమైన వ్యక్తి అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం.

ఇతని వ్యతిరేక చర్యలతో ఇస్లాం చరిత్ర నిండియున్నది. వీటిని పరిమిత సమయంలో ప్రస్తావించలేము. ఉదాహరణగా కొన్నిటిని ప్రస్తావించుచున్నాను. షవ్వాల్ హిజ్రి 3 (మార్చి క్రీ॥శ॥ 624) లో మక్కా అవిశ్వాసులు బదర్ పరాజయ ప్రతీకారము తీసుకొనుటకు అబూసుఫ్యాన్ నేతృత్వములో మూడు వేల సైనికుల సైన్యమును తీసుకొని మదీనాపై దాడి చేయుటకు ముందుకు వచ్చుచుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వములో ఒక వెయ్యి మందితో కూడిన ముస్లిం సైన్యము మదీనాపై జరుగుచున్న దాడిని నిలువరించుటకు ఉహద్ మైదానము వైపు బయలు దేరిరి. ఇటువంటి ప్రమాదకర, సున్నితమైన సమయంలో అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ద్రోహము చేసి, తన మూడు వందల మిత్రులతో తిరిగి మదీనా వెళ్ళిపోయెను.

గౌ॥శ్రో॥ ప్రపంచములోని ప్రతి దేశము, జాతిలో ద్రోహమునకు మరణ శిక్ష గలదు. కాని ఈ ద్రోహి, ప్రవక్త అవమానితునికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక అధికారి వలె మరణ శిక్ష విధించలేదు. అతన్ని అతని స్థితిపై వదిలివేసెను. మీరు విన్నట్లు "ముస్తలఖ్ యుద్ధ సమయమున మదీనా చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి (11వ పేజిలో)

# జుమా ప్రసంగము

గతంలో ప్రస్తావించబడిన బద్రి అనుచరుల ఆంశాలలో కొన్ని ఆంశాలు మిగిలిపోయాయి. కావున ఆయా విషయాలను నేడు మీ ముందు ప్రస్తావించుతాను. ఈ ప్రస్తావన తరువాత బద్రీ అనుచరుల ఈ పరంపర లేదా నేను ప్రస్తావించుతున్న ఈ ఆంశాల పరంపర ముగిసిపోతుంది.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ రజి ఇలా ఉల్లేఖించారు. వారి తండ్రి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని యుద్ధం కోసం మమ్ములను సాగనంపినచో మా అహారంగా ఖర్జూరపు ఒక సంచి మాత్రమే ఉండేది. సైనాధ్యక్షులవారు అందులో నుండి మాకు పిడికెడు ఖర్జూర ఫండ్లను పంచిపెట్టేవారు.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే నాపై ఒక్కసారి దరూద్ షరీఫ్‌ను పంపుతారో అతనిపై అల్లాహ్ తాలా 10 సార్లు శుభములను అవతరింపజేయును. కావున నాపై తక్కువగా దరూద్‌ను పంపుతారో, ఎక్కువగా పంపుతారో ఇక మీ ఇష్టం . మరొక కథనములో ఈ విధముగా గలదు.

‘ ఇస్లాం చరిత్రను చదివినచో మనకు తెలియు విషయమేమనగా, అనుచరులు యుద్ధాలకు ఏ విధముగా వెళ్ళేవారు అనగా యుద్ధంలో వీరమరణం పొందడంనే వారు తమ సంతోషం, సంతృప్తిగా భావించేవారు అని అర్థమవుతుంది. ఒకవేళ వారికి యుద్ధంలో ఏ కొంచం బాధ కల్గిన కూడ దానిని వారు బాధగా భావించేవారు కాదు.

అనుచరులకు చెందిన ఆ బృంధంలో నుండి ఇద్దరు అనుచరులు అనగా అమర్ బిన్ ఉమయ్య జమ్రీ మరియు ముంజిర్ బిన్ ముహమ్మద్‌లు తమ ఒంటెలను మేపడం కోసం వాటిని తీసుకొని ఆ ముసల్మాను అనుచరుల నుండి దూరంగా వెళ్ళారు. వారు దూరం నుండే తమ గుడారాల వైపు చూడగా అక్కడ గుడారలపై పక్షులు తిరుగుతూ కనిపించాయి. వారు ఆ ఎడారి సంకేతాలను చాలా సులువుగా అర్థం చేసుకున్నారు.

ఇస్మాయిల్ బిన్ ముహమ్మద్ బిన్ సఅద్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాయిబ్ బిన్ ఉమైరుల్ ఖారికి ఒకవేళ సఅద్ బిన్ ఖౌలా మక్కాలో మృతి చెందినచో వారిని మక్కాలో సమాధి చేయకండి అని ఆదేశించారు.

పాకిస్తాన్ అహ్మదియ్యుల కోసం దుఆ చేయమని కోరుతున్నాను. వారిపై వచ్చిన కఠిన పరిస్థితులను సులువు చేయమని అల్లాహ్ తాలాతో దుఆ చేయండి. న్యాయబద్ధముగా వ్యవహరించాలని, చట్టాలను అమలు చేయాలని అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేఉతో చేయునట్టి దౌర్జన్యాలను ఆపివేయాలని లేదా వారిని శిక్షించమని దుఆ చేయండి.

ఇప్పుడు నేను జుమా నమాజ్ తరువాత కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించుతాను. ఇప్పుడు వారి ప్రస్తావన చేయుదును.

మొదటి ప్రస్తావన గౌ॥ రషీద్ అమరులు గారిది. వీరు గుజరాత్ రాష్ట్రంలోని గౌటరియాల జిల్లాకు చెందిన చౌద్రి బషారత్ అహ్మద్ గారి కుమారుడు. కొంత మంది అహ్మదియ్య శత్రువులు వీరిని 19 ఫిబ్రవరి 23న వీరి ఇంటికి వచ్చి కాల్పులు జరిపి హతమార్చినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు మృతి చెందునాటికి 70 సంవత్సరాలకు పైబడిన వయస్సు గలదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 ఫిబ్రవరి 2023, (24 తబ్లిఘ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గతంలో ప్రస్తావించబడిన బద్రి అనుచరుల ఆంశాలలో కొన్ని ఆంశాలు మిగిలిపోయాయి. కావున ఆయా విషయాలను నేడు మీ ముందు ప్రస్తావించుతాను. ఈ ప్రస్తావన తరువాత బద్రీ అనుచరుల ఈ పరంపర లేదా నేను ప్రస్తావించుతున్న ఈ ఆంశాల పరంపర ముగిసిపోతుంది.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజిను గూర్చి ఇలా లిఖించబడింది. వారి రజి తండ్రిగారి రబిఅ బిన్ కఅబ్ బిన్ మాలిక్ బిన్ రబిఅ. వీరు రజి కొన్ని కథనాలను ఉల్లేఖించారు. అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ బిన్ రబిఅ తన తల్లి హజ్రత్ ఉమ్మే అబ్దుల్లాహ్ లైలా బిన్త్ అబూ హష్మాతో ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. మేము ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయడానికి సిద్ధమవుతున్నాము. ఆమిర్ బిన్ రబిఅ ఏదో మా పని మీద బయటికి వెళ్ళారు. అప్పటి వరకు ఇస్లాంను స్వీకరించని హజ్రత్ ఉమర్ అజి ఏదో పనిపై మా ముందు నుండి వెళ్ళుచున్నాడు. నన్ను చూసి నా ముందు నిలబడ్డాడు. వారు మమ్ములను చాలా చిత్రహింసలకు గురి చేసేవారు, బాధించేవారు. హజ్రత్ ఉమర్ రజి నన్ను “ఓ ఉమ్మే అబ్దుల్లాహ్! ఎక్కడికైనా వెళుచున్నారా? అని అడిగాడు. అందుకు నేను అవును. అల్లాహ్ ప్రమాణం! మేము అల్లాహ్ భూభాగానికి వెళ్ళుచున్నాము , అక్కడ మాకు అల్లాహ్ తాలా స్వేచ్ఛను కల్పించును. మీరు మమ్ములను చాలా చిత్ర హింసలకు గురి చేస్తున్నారు. మాతో కఠినముగా వ్యవహరిస్తున్నారు అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్‌యే మీకు సంరక్షకుడు అని నాతో అన్నాడు.

మరల వారు ఇలా తెలిపారు. నేను ఆ రోజు హజ్రత్ ఉమర్ రజి మాటలలో ఎన్నడు చూడని సున్నితత్వాన్ని చూశాను. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. మొత్తానికి మేము వలస వెళ్ళడం వారిని బాధించింది. మరల వారు ఇలా తెలిపారు. అంతలోనే హజ్రత్ ఆమిర్ తన పనిని ముగించుకొని తిరిగి వచ్చాడు. అప్పుడు నేను వారితో ఓ అబూ అబ్దుల్లాహ్! మీరు ఇప్పుడు ఉమర్‌ను మరియు వారి సున్నితత్వంను, బాధను చూశారా? అని అడిగాను. బహుశా ఆమే చెప్పిఉండవచ్చును. అందుకు హజ్రత్ ఆమిర్ రజి అతడు ముసల్మానుడు అవుతాడని నీవు ఆశిస్తున్నావా? అని అడిగాడు. అందుకు ఆమే అవును నేను ఆశిస్తున్నాను అని సమాధానం ఇచ్చింది. అప్పుడు హజ్రత్ ఆమిర్ రజి ఖత్తాబ్ గాడిద ఇస్లాంను స్వీకరించిన స్వీకరించవచ్చును కాని నీవు ఏ వ్యక్తిని అయితే చూశావో అతడు అనగా హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించడు అని అన్నాడు. హజ్రత్ లౌలా మరల ఇలా తెలిపింది. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం పట్ల కఠినముగా వ్యవహరించడం, వ్యతిరేకించడం వలన ఇలాంటి అపనమ్మకం కల్గింది. (ఉసదుల్ ఘాబ భాగం 3, పుట 118, ఆమిర్ బిన్ రబిఅ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (ఫజాయిలుస్సహాబతు లి ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్, భాగం 1, పుట 279, జామిఉల్ ఖురా 1983) (అస్సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ భాగం 1, పుట 370, దారుల్ కుతుబుల్ అరబి, బెహ్‌రూత్

లిబ్నాన్ 1990)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ బిన్ రజబిఅ రజి తన తండ్రిని ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను నఖ్లా వైపు యుద్ధానికి పంపారు. ఈ యుద్ధానికి సరియా అబ్దుల్లాహ్ బిన్ హజష్ అని పేరు కూడ గలదు. ఇది బదర్ యుద్ధం కంటే ముందు జరిగిన సంఘటన. ఆ యుద్ధానికి మమ్ములను సాగనంపారు. మాతో పాటు హజ్రత్ అమర్ బిన్ సురాఖ కూడ ఉన్నాడు. వారు బక్కగా పొడుగ్గా ఉండేవారు. మార్గమధ్యలో వారికి తీవ్రముగా ఆకలి వేసింది. అందువలన వారు నిరుత్సాహపడిపోయారు. మాతో సరిగా నడవలేక పోయారు. క్రింద పడిపోయేవారు. అంతగా ఆకలి వేసింది. అప్పుడు మేము ఒక రాయిని తిసుకవచ్చి దానిని వారి కడుపుపై పెట్టి నడుముకు గట్టిగా కట్టివేశాము. అప్పుడు వారు మాతో కలిసి ప్రయాణించసాగారు. మేము ఒక అరబ్ తెగవారి వద్దకు చేరుకున్నాము. వారు మాకు ఆతిథ్యంను అందించారు. ఆ తరువాత వారు రజి వడివడిగా నడవసాగారు. ఆపై ఇలా అన్నారు. మానవుని కాళ్ళు మానవుని కడుపును మోస్తుందని నేను ఇన్ని రోజులు భావించాను. కాని నిజానికి మానవుని కడుపుయే మానవుని కాళ్ళను కూడ మోస్తుంది అని ఈ రోజు అర్థం చేసుకున్నాను. (మాఅరుఫతుస్సహాబ, అల్ అల్లామా అబూ నయిమ్, భాగం 1, పుట 2004-2005 అమర్ బిన్ సురాఖ, దారుల్ వతన్ లిన్నషర్) (సీరత్ ఖాతముస్నబియ్యాన్ (స) సాహెబ్జాదాహ్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 330)

ఆకలి వేసినప్పుడు, ఉపవాసాలు ఉన్నప్పుడు, బలహీనత ఉన్నప్పుడు మానవుడు నడవలేడు.

హజ్రత్ అబూ ఉమామ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకానోక సందర్భములో హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి మరియు హజ్రత్ సుహైల్ బిన్ హునైఫా రజిలను గూడాచారం కొరకు పంపించారు.

(కంజూలుల్ ఆమాల్, భాగం 4, పుట 470, హదీస్ 11399, మోఅస్ససతు రిసాలతు బెహ్రూత్ లిబ్నాన్ 1985)

హిజ్రి 8వ సంవత్సరంలో జరిగిన జాతుస్సలాసీల్ యుద్ధంలో హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి కూడ పాల్గొన్నారు. ఆ యుద్ధంలో వారి భుజానికి ఒక బాణము గ్రుచ్చు కున్నది. అందువలన వారు గాయపడ్డారు. (సీరే ఏలామున్నబులా సీరతున్నబి, భాగం 2, పుట 149, ఘజ్వా జాతుస్సలాసీల్ రిసాలతు ఆలమియతు 1985)

అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ తన తండ్రి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజిను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సమాధి వద్ద నుండి వెళ్ళు చున్నారు. ఆ క్రమంలో ఈ సమాధి ఎవరిది? అని వివరాలు అడిగారు. అందుకు ప్రజలు ఫలాన మహిళ సమాధి అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హూజూర్ (స) మీరు నాకు ఎందుకు ఈ విషయాన్ని గూర్చి చెప్పలేదు? అని మందలించారు. అందుకు ప్రజలు మీరు నిద్రపోతున్నారు. కావున మిమ్ములను మేల్కొల్పడం సమంజసం కాదని భావించాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఇకపై ఇలా చేయకండి. మీ బందువులు జనాజ నమాజ్ కొరకు కూడ నన్ను పిలవండి అని తెలిపారు.

ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను అక్కడే వరుసలలో నిలబెట్టారు. ఆపై ఆ మహిళ జనాజ నమాజ్‌ను చదువించారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 24, పుట 443, హదీస్ 15673, మోఅస్ససతురిసాలతు బెహ్రూత్) సమాధి ముందే.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ రజి ఇలా ఉల్లేఖించారు. వారి తండ్రి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని యుద్ధం కోసం మమ్ములను సాగనంపినచో మా అహారంగా ఖర్జూరపు ఒక సంచి మాత్రమే ఉండేది. సైనాధ్యక్షులవారు అందులో నుండి మాకు పిడికెడు ఖర్జూర ఫండ్లను పంచిపెట్టేవారు. అలా చివరికి ఒక్కొక్క ఖర్జూర పండును పంచుకునే సమయం కూడ వచ్చేది. ఆ తరువాత అవి కూడ అయిపోయేవి. ప్రయాణంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క ఖర్జూర పండును మాత్రమే ఇచ్చేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి ఇలా తెలిపారు. నేను ఇలా విన్నవించుకున్నాను. అబ్బాజాన్! ఒక్కదానితో కడుపు ఎలా నిండిపోయేది?. అందుకు వారు ఇలా తెలిపారు. నా ప్రియమైన కుమారుడా!. అలా అనకుము. ఎందుకనగా మా వద్ద ఏమిలేని స్థితిలో ఆ ఒక్క ఖర్జూర పండు విలువ మాకు తెలిసేది.

(హుల్యతుల్ అవ్లియా వ త్తబ్ఖాతుల్ అస్ఫియా భాగం 1, పుట 179, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 1996) ఒక్క ఖర్జూర పండు విలువ ఆకలితో ఉ న్నవ్యక్తిని అడిగా చూడుము నీకే తెలుస్తుంది.

హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఖైబర్ ప్రాంతం నుండి యూదులను బహిష్కరించారు. ఆపై ఖురా లోతట్టు ప్రాంతములో ఉన్నటు వంటి వారి భూములన్నింటిని ప్రజలలో పంచిపెట్టారు. వారిలో హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ కూడ ఉన్నారు. (కితాబుల్ అఖ్బారుల్ మదీనతున్నబియ్యతు అబూ జైద్ ఉ మర్ బిన్ షోబతు, సంపుటి 1, పుట 181, అమరే ఖైబర్ ప్రచురణ దారుల్ ఉ ల్యాన్)

హజ్రత్ ఉమర్ రజి జాబియా వెళ్ళినప్పుడు, ఈ జాబియా దిమిష్కస్ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి నగరాలలో ఒక నగరం. హజ్రత్ ఆమిర్ రజి కూడ వారితో పాటు వెళ్ళారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి పతాకమును హజ్రత్ ఆమిర్ రజి పట్టుకున్నారు. అదే విధముగా హజ్రత్ ఉస్మాన్ రజి హజ్ యాత్రకు వెళ్ళినప్పుడు వారు హజ్రత్ ఆమిర్ రజిను మదీనాలో తమ ప్రతినిధిగా నియమించారు. (అల్ అసాబ ఫిత్తమిజీ స్సహాబ సంపుటి 3, పుట 469, ఆమిర్ బిన్ రబిఅ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1995)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 91, జాబియ పద అర్థం. దారు సాదిరు బెహ్రూత్ లిబ్నాన్) (సీర ఆలమున్నబ్‌లా సంపుటి 2, పుట 334, ఆమిర్ బిన్ రబిఅ అర్రిసాలతుల్ ఆలమియతు 1985) తాత్కాలిక అమీర్‌గా నియమించారు.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి మృతిని గూర్చి భిన్న కథనాలు గలవు. కొందరు వారు రజి హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో మృతి చెందారు అని పేర్కొనగా, మరికొందరు హిజ్రి 32వ సంవత్సరంలో మృతి చెందారని, మరికొందరు హిజ్రి 33వ సంవత్సరములో మృతి చెందారని, మరి కొందరు హిజ్రి 36వ సంవత్సరములో మృఇ చెందారని, మరికొందరు హిజ్రి 37వ సంవత్సరములో మృతి చెందారని పేర్కొన్నారు. అల్లామా ఇబ్నే అసాకిర్‌లో పొందిన పర్చిన ప్రకారంగా చూసినచో హిజ్రి 32వ సంవత్సరం సరైనదిగా అర్థమవుతుంది. (తారీఖ్ దిమిష్కల్ కబీర్ అజ్ అబ్నే అసాకిర్ భాగం 27, పుట 229, ఆమిర్ బిన్ రబిఅ, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి లిబ్నాన్ 2001)

వారి రజి మరణంను గూర్చి పేర్కొనబడిన కథనాలలో ఒక కథనములో హజ్రత్ ఉస్మాన్ రజి వీరమరణం పొందిన తరువాత వారురజి వారి ఇంట్లోనే ఉ ండేవారు, బయటికి వచ్చేవారు కాదు. అలా ప్రజలకు వారి రజిని గూర్చిన ఎలాంటి సమాచారం ఉండేదికాదు. చివరికి వారి రజి గారి జనాజను వారి ఇంట్లో నుండి బయటికి తీసుకవచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 296, ఆమిర్ బిన్ రబిఅ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్, 1990)

అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ తమ తండ్రి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజిను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో ఒక వ్యక్తి బనూ ఫజారా తెగకు చెందిన ఒక మహిళతో రెండు చెప్పుల జతల మెహర్ క్రింద వివాహం చేసుకున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వివాహాన్ని సమ్మతించారు. అనగా తక్కువలో తక్కువగా మెహర్‌ను నిర్ణయించిన కూడ హుజూర్ (స) సమంజసంగానే భావించారు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 24, పుట 445, కథనము 15676, మోఅస్ససతురిసాలతు బెహ్రూత్)

అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ రజి తన తండ్రి హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణంలో రాత్రివేళ ఒంటె వీపుపై కూర్చొని నఫిల్ నమాజ్‌ను చదువుచుండగా నేను చూశాను. ఆ ఒంటె ఎటువైపు ముఖము పెట్టి ప్రయాణిస్తున్నదో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అటువైపే చూస్తు నమాజ్ చదివారు. (సహి బుఖారి, కితాబు తఖ్సీరు స్సలాతు, బాబ్ మిన్ తతవ్వఅ ఫి స్సఫరి... హదీస్ 1104)

ప్రయాణంలో వాహనం వెళ్ళుచున్న దిశవైపే ముఖమును త్రిప్పి నమాజ్ చదువుటకు అనుమతి గలదు.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి ఇలా ఉల్లేఖించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒక కటిక చీకటిలో ప్రయాణించాను. మేము ఒకచోట ఆగినాము. ఒక వ్యక్తి నేలమీది రాళ్ళను ఏరి ప్రక్కకు పడేసి, నమాజ్ కోసం నెలను చదును చేశాడు. ఆ నేలలో నమాజు చదివాము. ఉదయం వేళ మేము ఖిబ్లా దిశలో కాకుండా వేరొక దిశలో నమాజు చదివినట్లుగా తెలిసింది. ఖిబ్లాకు భిన్నముగా. ఈ విషయాన్ని మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశాను. ఓ రసూలుల్లాహ్ (స)! మనము రాత్రివేళ ఖిబ్లా దిశలో కాకుండా మరొక దిశలో నమాజు చదివాము. మరల ఇలా తెలిపారు. అప్పుడు అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించాడు. అనగా వలిల్లాహిల్ మష్రిఖు వల్ మఘ్‌రిబు ఫ అయినమా తూవల్లూ ఫసమ్మ వజ్‌హుల్లాహి (బఖ్రాహ్: 116) తూర్పు పడమరలు అల్లాహ్‌కే చెందును. కావున నీవు ఎటువైపు ముఖమును త్రిప్పుచు నమాజ్ చదివినను అటువైపు అల్లాహ్ మహత్యమును పొందెదవు. (హుల్యతుల్

అవ్‌లియా, వత్తభ్ఖాతుల్ అస్‌ఫియా, సంపుటి 1, పుట 179–180, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 1996) అనగా పొరపాటున చదివినచో ఎలాంటి పాపము లేదు. బహుశా ఈ విషయాన్ని నచ్చజెప్పుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివి వినిపించవచ్చును. అంతేగాని ఆ సమయంలోనే అవతరించడం తప్పనిసరి కాదు. మొత్తానికి ఈ ఆధారము హుల్యతుల్ అవ్‌లియాకు చెందినది.

హజ్రత్ ఆమిర్ బిన్ రబిఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే నాపై ఒక్కసారి దరూద్ షరీఫ్‌ను పంపుతారో అతనిపై అల్లాహ్ తాలా 10 సార్లు శుభములను అవతరింపజేయును. కావున నాపై తక్కువగా దరూద్‌ను పంపుతారో, ఎక్కువగా పంపుతారో ఇక మీ ఇష్టం . మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఆమిర్ బిన్ రబిలా రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే నాపై దరూద్ షరీఫ్‌ను పంపుతారో అట్టి వ్యక్తి అలా పంపుతున్నంత సమయం దేవదూతలు అట్టి వ్యక్తిపై కూడ శుభములను పంపుతారు. కావున దాసుడు కోరుకున్నచో ఎక్కువ దరూద్‌లను పంపువచ్చును. లేదా తక్కువ దరూద్‌ను పంపవచ్చును. (హుల్యతుల్ అవ్‌లియా వ త్తభ్ఖాతుల్ అస్‌ఫియా సంపుటి 1, పుట 180, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1996)

తదుపరి ప్రస్తావన హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజి గారిది. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజిను గూర్చి ఇలా గలదు. వారి సంతానం కొనసాగలేదు.

(అత్తభ్ఖాతుల్ కుబ్రా, భాగం 3, పుట 266, హర్రామ్ బిన్ మిల్‌హాన్, ప్రచురణ దారుల్ హయా అత్తారసు బెహ్రూత్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్‌అబీ తల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. హజ్రత్ అనస్ రజి నాతో ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ మామగారైన హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజిను వీరు ఉమ్మే సులైమ్ గారి సోదరుడు. 70 ఒంటెలను ఇచ్చి బనూ ఆమిర్ తెగవైపు పంపించారు. ఆమిర్ బిన్ తుఫైల్ అన్యారాధుల నాయకుడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మూడు షరతులలో ఒక షరతును అంగీకరించాలని కోరాడు. ఒకటి నగరవాసులపై మీకు అధికారం ఉండును, గ్రామీణ ప్రజానికంపై నాకు అధికారం ఉండును. రెండవది మీ తరువాత మీ ఉత్తరాధిగా నేనే కొనసాగుతాను. మూడవది లేనిచో ఘత్ఫాన్ తెగకు చెందిన 2000ల మందితో నేను మీపై దాడి చేస్తాను. మొత్తానికి ఆమిర్ ఎవరో ఒక మహిళ ఇంట్లో తావూన్ మహమ్మారికి గురి అయినాడు. తావూన్ బయటపడగా అతడు ఇది సాధారణ వాపు. ఇది ఆలే సులూల్‌కు చెందిన ఒక మహిళ ఒంటెకు వచ్చిన జబ్బు వంటిది. కావున మీరు నా గుర్రాన్ని నాకు అప్పగించండి అని ప్రజలతో అన్నాడు. ఆ తరువాత గుర్రంపై కూర్చొని బయలుదేరబోయాడు. ఆ తరుణంలోనే గుర్రంపైనే మరణించాడు. చివరికి అతడు నీచమైన చావు చచ్చాడు. ఇతనిని గూర్చి ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది.

మరల కథనాలను చూసినచో ఇతని గూర్చి, ఇతని తెగను గూర్చిన ప్రస్తావనలు మనకు లభిస్తాయి. హజ్రత్ ఉమ్మే సలీం సోదరుడు హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజి, ఒక కుంటి వ్యక్తి ని ఆ తెగకు చెందిన మరొక వ్యక్తిని తీసుకొని బనూ ఆమిర్ తెగ వారి వద్దకు వెళ్ళారు. హర్రామ్ ఆ ఇరువురితో ఇలా అన్నారు. మీరు నాకు సమీపంలోనే ఉండండి. నేను వారి వద్దకు వెళ్ళివస్తాను. ఒకవేళ వారు నాతో మంచిగా వ్యవహరించినచో మీరు కూడ రండి. ఒకవేళ నన్ను హత్య చేసినచో మీరు మీ మిత్రుల వద్దకు చేరుకొని వారికి ఈ ఘటనను గూర్చి తెలియజేయండి. హజ్రత్ హర్రామ్ రజి ఆమిర్ ప్రజల వద్ధకు వెళ్ళి వారితో ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సందేశాన్ని అందించుటకు మీరు నాకు అభయాన్ని కల్పించుతున్నారా? . ఆ తరువాత వారు రజి వారితో సంభాషణల పరంపరను కొనసాగించారు. అంతలోనే ఆ తెగకు చెందిన ప్రజలు ఒక వ్యక్తికి సైగ చేయగా అతడు వెనుక నుండి వచ్చి వారిపై గురి పెట్టి భర్చిని విసరగా అది వారి శరీరం లో నుండి బయటికి వచ్చింది.

హజ్రత్ హర్రామ్ రజి యల్లాహ్ తాలా అన్‌హు ఆ గాయం నుండి బయటికి వస్తున్న రక్తాన్ని చేతపట్టుకొని తమ ముఖముపై రాసుకుంటూ ఇలా అన్నారు. అల్లాహు అక్బర్, ఫుజ్‌తు వ రబ్బిల్ కఅబతి. అల్లాహ్ అక్బర్ కాబా సంరక్షకుడి ప్రమాణం! నేను నా పరమార్ధాన్ని పొందాను.

ఆ తరువాత ఆ ప్రజలు మిగిలిన వారిని వెంబడించారు, ఆపై వారిని కూడ హతమార్చినారు. ఆ తరువాత మిగిలిన ఖారిలపై కూడ దాడులు చేశారు. అందరిని హతమార్చినారు. కేవలం కుంటి వ్యక్తిని మాత్రమే వదిలి వేశారు. ఆ కుంటి వ్యక్తి కొండ అంచుకు చేరుకున్నాడు. అల్లాహ్ తాలా ఆ ఘటనను గూర్చి మాకు తెలియజేశాడు. ఆ తరువాత ఆ ఘటన అందరిలో వ్యాపించింది. అనగా మా తరుపున మీరు మా జాతి వారికి తెలియజేయండి. మేము మా అల్లాహ్‌ను కలుసుకున్నాము. అతడు మా పట్ల హర్షంను వ్యక్త చేశాడు. మమ్ములను కూడ హర్షింప జేశాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 30 రోజుల వరకు వరుసగా ప్రతి రోజు ఉదయం వేళ వారికి వ్యతిరేకముగా అనగా రిఇల్, జక్వాన్, బనూ లైహాన్, మరియు ఉసయ్యలను శపించసాగారు. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ద్రోహాన్ని ప్రదర్శించారు. ఇది బుఖారి కి చెందిన కథనము.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వతుల రజీఇ వ రిఇల్ వ జక్వాన్... హదీస్ 4091)

బుఖారికిచెందిన మరొక కథనము కూడ గలదు. అందులో హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. వారిని భర్చీతో గాకుండా ఈటతో హతమార్చినారు.

(సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ మన్ యన్‌కిబ్ అవ్ యుథ్‌అన ఫి సబీలిల్లాహి, హదీస్ 2801)

మరొక కథనములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల వరకు ఉదయం నమాజ్ తరువాత వారిని అనగా బనూ సులైమ్‌ఉ చెందిన రెండు తెగలు అనగా రిఇల్, జక్వాన్‌లను శపించారు అని గలదు.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఇలా మేము ఆ నాటి నుండే శపించడం ప్రారంభించాము. అంతకు ముందు ఎన్నడు ఇలా ఎవరిని శపించలేదు.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వతుల్ రజీఇ, వ రిఇల్ వ జక్వాన్..... హదీస్ 4088)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు హాఫిజ్‌ల వీరమరణంను గూర్చి తెల్పుచూ అనుచరుల త్యాగస్ఫూర్తిని గూర్చి ఇలా వివరించారు:

“ ఇస్లాం చరిత్రను చదివినచో మనకు తెలియు విషయమేమనగా, అనుచరులు యుద్ధాలకు ఏ విధముగా వెళ్ళేవారు అనగా యుద్ధంలో వీరమరణం పొందడంనే వారు తమ సంతోషం, సంతృప్తిగా భావించేవారు అని అర్ధమవుతుంది. ఒకవేళ వారికి యుద్ధంలో ఏ కొంచం బాధ కల్గిన కూడ దానిని వారు బాధగా భావించేవారు కాదు. పైగా వారు ఆ బాధను సుఖముగా భావించేవారు. ఈ క్రమంలోనే ఇస్లామీయ చరిత్రను చూసినచో అధిక అనుచరులతో ఇలాంటి ఘటనలు జరిగినట్లు మనకు తెలుస్తుంది. వారు దేవుని మార్గంలో చనిపోవడాన్నే తమ జీవిత పరమార్ధముగా భావించుకునేవారు. ఉదా॥ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత మంది హాఫిజ్‌లను మధ్య అరబ్‌కు చెందిన తెగలవారి వైపు ప్రచారం కొరకు పంపించారు. వారిలో హర్రామ్ బిన్ మిల్‌హాన్ ఇస్లాం సందేశాన్ని తీసుకొని ఆమిర్ తెగకు చెందిన నాయకుడు ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు చేరుకున్నారు. మిగిలిన అనుచరులు వెనకాలే ఉన్నారు. ప్రారంభంలో ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని తెగ వారు దాంభికత్వంను ప్రదర్శిస్తూ వారిని స్వాగతించారు. ఆ తరువాత వారు రజి సంతృప్తి చెందుతూ వారికి ప్రచారం చేయడం ప్రారంభించారు. వారిలో కొంత మంది దుష్టులు ఒక దుష్టుడికి సైగా చేశారు. అతడు ఆ సైగను అర్ధం చేసుకొని హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజిపై వెనక నుండి భర్చితో దాడి చేశాడు. ఫలితముగా వారు క్రిందపడిపోయారు. క్రింద పడుతున్నప్పుడు వారి నోటి వెంట అల్లాహు అక్బర్ ఫుజ్‌తు వ రబ్బిల్ కఅబతి అనగా కాబా సంరక్షకుడి ప్రమాణం! నేను మోక్షాన్ని పొందాను. ఆ తరువాత ఆ దుష్టులు మిగిలిన అనుచరులను ముట్టడించి వారిపై కూడ దాడి చేశారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి గారి స్వతంత్ర బానిస ఆమిర్ బిన్ ఫుహైరాహ్ ప్రస్థాన సమయంలో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నాడు. వారిని గూర్చి ఇలా ప్రస్తావన గలదు. ఒక విధముగా చెప్పాలంటే వారిని హత్య చేసిన హంతకుడే స్వయముగా ఇలా చెప్పాడు. ఇతడు తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించాడు. నేను ఆమిర్ బిన్ ఫుహైర రజిను హతమార్చినప్పుడు వారి నోటి నుండి ఫుజ్‌తు వల్లాహి అనగా అల్లాహ్ ప్రమాణం! నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. ఈ ఘటనలు అనుచరులు మరణాన్ని చూసి బాధపడే బదులుగా సంతోషించేవారని తెల్పుచున్నాయి.

(ఏక్ ఆయత్‌కి పుర్ మాఅరుఫ్ తఫ్సీర్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 612–613)

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. నజద్‌కు చెందిన కొంత మంది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చారు. దానిని నేను వదిలి వేస్తాను. ఈ క్రమంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారిని ఆధారం చేసుకొని ఒక విషయాన్ని తెల్పుచున్నాను. ఈ ప్రస్తావన చాలా వివరణాత్మకముగా ఉన్నది. వారు రజి ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు. “ అబూ బరాఅ ఆమిరి అనబడే వ్యక్తి మధ్య అరబ్‌కు చెందినన ఆమిర్ తెగ యొక్క నాయకుడిగా కొనసాగుతున్నాడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకోవడానికి వచ్చాడు. హుజూర్ (స) ఎంతో మృదుస్వభావంతో, కోమలంగా అతనికి ఇస్లాం సందేశాన్ని అందించాడు. అతడు

ఎంతో ఆసక్తిని కనబర్చుతూ శ్రద్ధతో హుజూర్ (స) ప్రచారంను విన్నాడు. కాని ఇస్లాంను స్వీకరించలేదు. కాని అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. అనగా మీరు నాతో పాటు కొంత మంది అనుచరులను నజద్‌కు పంపించండి. వారు అక్కడికి చేరుకొని నజద్ ప్రజలకు ఇస్లాంను గూర్చి ప్రచారం చేస్తారు. నజద్ ప్రజలు మీ సందేశాన్ని తిరస్కరించనే నమ్మకం నాకు ఉన్నది. అందుకు హుజూర్ (స) నజద్ ప్రజలపై నాకు ఏ మాత్రం నమ్మకం లేదు అని అన్నారు. అబూబరాఅ ఇలా అన్నాడు. మీరు ఏ మాత్రం చింతించకండి. నేను వారిని కాపాడుతాను. నేను వారికి అభయాన్ని కల్పించుతాను. అబూ బరాఅ ఆ తెగకు నాయకుడు, ప్రభావశీలుడు కావున అతడు నమ్మకాన్ని కల్గించగా హుజూర్ (స) అతని మాటలను నమ్మి అనుచరుల ఒక సమూహాన్ని నజద్‌వైపు పంపించారు.

ఇది ఇస్లామీయ చరిత్రకు చెందిన కథనము. బుఖారిలో ఈ విధముగా గలదు. రిఇల్ మరియు జక్వాన్ వంటి మొ॥ తెగలకు (ఇవి ప్రముఖ తెగలైన బనూ సులైమ్‌కు చెందిన ఉపతెగలు) చెందిన కొంత మంది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఇస్లాంను స్వీకరించుతాము అని నమ్మించి ఇలా అభ్యర్థించారు. మా తెగకు చెందిన ఇస్లాం వ్యతిరేకుల నుండి మమ్ములను కాపాడుటకు (ఇక్కడ ఎలాంటి సహాయం ప్రచారమా లేక సైన్యమా అనే వివరణ లేదు) కొంత మందిని పంపించండి. అందుకు హుజూర్ (స) కొంత మందితో కూడిన చిన్నపాటి సైన్యాన్ని పంపించారు. ఆ రెండు కథనాలను కలిపి చూసినచో వచ్చే ఫలితము ఏమనగా, రిఇల్ మరియు జక్వాన్ ప్రజలతో పాటు ఆమిర్ తెగకు చెందిన నాయకుడు అబూబరాఅ ఆమిర్ కూడ వచ్చి ఉండవచ్చును. అతడే వారి తరుపున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సంభాషించి ఉండవచ్చును. కావున చారిత్రక ఆధారములను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు నజద్ ప్రజలపై నమ్మకం లేదు అని చెప్పడం, అందుకు మీరు ఏ మాత్రం చింతించకండి. వారికి నేను అభయాన్ని కల్పిస్తాను, మీ అనుచరులకు ఎలాంటి ఇబ్బంది కలుగదు అని అబూబరాఅ చెప్పడంను చూసినచో అబూ బరాఅతో పాటు రిఇల్ మరియు జక్వాన్‌కు చెందిన ప్రజలు కూడ వచ్చారని అర్థమవుతుంది. అందువలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి చింతించసాగారు. వాస్తం అల్లాహ్‌కే తెలుసు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 4వ సంవత్సరం సఫర్ మాసంలో ముంజిర్ బిన్ అమర్ మరియు అన్సార్‌ల నాయకత్వంలో ఒక అనుచర బృంధాన్ని పంపించారు. వీరందరు సాధారణముగా అన్సారులే. వీరి సంఖ్య 70 వరకు ఉంటుంది. సుమారుగా అందరికి అందరు ఖారీలే. అనగా ఖుర్‌ఆన్ ను చాలా శ్రేష్టముగా పారాయణం చేయువారు. వీరు ఉదయం వేళ అడవుల నుండి కట్టెలను కొటుకొని వచ్చి అమ్మేవారు. వచ్చిన డబ్బులతో జీవితాన్ని పోషించుకునేవారు. రాత్రివేళలో అధికముగా ప్రార్థనలు చేసేవారు. ఈ అనుచరుల బృంధం ఒక బావి వద్దకు చేరుకున్నప్పుడు ఆ తరువాత ఈ బావికి ఆ కారణంగానే బియిరే మవూన అని పేరు వచ్చింది. వారిలో ఒక అనుచరుడు అనస్ బిన్ మాలిక్ రజి గారి మామ గారైన హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరుపున ఇస్లాం ప్రచారాన్ని వ్యాపింపజేయుటకు ఆమిర్ తెగ వైపు, అబూ బరాఅ ఆమిర్ సోదరుడి కుమారుడైన ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు బయలు దేరినారు. మిగిలిన అనుచరులు వెనకాలే ఉన్నారు. హర్రామ్ బిన్ మిల్‌హాన్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రాయభారిగా ఆమిర్ బిన్ తుఫైల్ మరియు అతని మిత్రుల వద్దకు చేరుకోగా, వారు కపటంను ప్రదర్శిస్తూ వీరి రజిను స్వాగతించారు. వారి స్వాగతాన్ని స్వీకరించిన హర్రామ్ రజి సంతృప్తితో వారికి ఇస్లాం సందేశాన్ని అందించడం ప్రారంభించారు. కాని వారిలో నుండి కొంత మంది దుష్టులు మరొక దుష్టుడిగా సైగా చేయగా అతడు ఈ నిరపరాధి అయినా రాయబారిపై వెనక నుండి భర్చితో దాడి చేయగా వారు రజి అక్కడే కుప్పకూలిపోయారు. ఆ సమయంలో హర్రామ్ బిన్ మిల్‌హాన్ నోటి నుండి అల్లాహు అక్బర్ ఫుజ్‌తు వ రబ్బిల్ కఅబతి అనే పదాలు వెలువడ్డాయి. అనగా అల్లాహ్ అక్బర్! కాఅబ సంరక్షకుడి ప్రమాణం! మేము మా జీవిత పరమార్థాన్ని పొందాము అని అర్థం. ఆమిర్ బిన్ తుఫైల్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాయభారిని హతమార్చిన తరువాత మౌనంగా ఉండకుండా మిగిలిన ముసల్మానులపై కూడ దాడి చేయండి అని తమ జాతి ప్రజలను రెచ్చగొట్టాడు. కాని వారు అలా చేయడాన్ని తిరస్కరించారు. ఆపై అబూ బరాఅ అభయంలో ఉన్నవారిని మేము ఎలా హతమార్చగలము అని ప్రశ్నించారు. అప్పుడు ఆమిర్ సులైమ్, బనూ రిఇల్, జక్వాన్ మరియు ఉసయ్య వంటి తెగల వారిని తమకు తోడుగా పిలుచుకున్నాడు. (బుఖారి కథనము ప్రకారంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి బృంధంగా వచ్చిన వారిని) వీరందరు కలిసి తక్కువ సంఖ్యలో ఉన్నటు వంటి ముసల్మానులపై దాడి చేశారు. ఈ కౄరులు తమవైపు రావడాన్ని గమణించిన ముసల్మానులు వారితో మీకు మాకు ఎలాంటి శత్రుత్వం లేదు మమ్ములను వదిలి పెట్టండి అని అన్నారు. కాని వారు ఏ ఒక్కరి మాటలను పట్టించుకోలేదు. అందరిని ఖడ్గంతో నరికి చంపారు. ఆ సమయంలో అక్కడ ఉన్న అనుచరులందరిలో కేవలం ఒకే ఒక అనుచరుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఆ అనుచరుడు కుంటివాడు. అతడు కొండపైకి వెళ్ళి తన ప్రాణాలను కాపాడుకున్నాడు ఇది కథనం. ఆ అనుచరుడి పేరు కాఅబ్ బిన్ జైద్. కాని వాస్తవం ఏమిటనగా ఆ దాడిలో అతని ప్రాణాలు పోలేదు. కావున ఆ అనుచరుడు బయటపడ్డాడు.

అనుచరులకు చెందిన ఆ బృంధంలో నుండి ఇద్దరు అనుచరులు అనగా అమర్ బిన్ ఉమయ్య జమ్రీ మరియు ముంజిర్ బిన్ ముహమ్మద్‌లు తమ ఒంటెలను మేపడం కోసం వాటిని తీసుకొని ఆ ముసల్మాను అనుచరుల నుండి దూరంగా వెళ్ళారు. వారు దూరం నుండే తమ గుడారాల వైపు చూడగా అక్కడ గుడారలపై పక్షులు తిరుగుతూ కనిపించాయి. వారు ఆ ఎడారి సంకేతాలను చాలా సులువుగా అర్థం చేసుకున్నారు. అక్కడ ఏదో యుద్ధం జరిగింది అని ఆ దృశ్యాన్ని చూసిన వెంటనే అర్థం చేసుకున్నారు. తిరిగి వచ్చి చూడగా ఆ దుష్టులు, దుర్మార్గులు చేసిన పాపపు పనులు కన్నుల ముందు కనిపించాయి. దూరం నుండే ఆ దృశ్యాలను చూసి ఇప్పుడు ఏమి చెద్దాం అని వారు పరస్పరం చర్చించుకున్నారు. వారిలో ఒక అనుచరుడు మనం వెంటనే ఇక్కడి నుండి మదీనాకు వెళ్ళిపోవాలి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘటనను గూర్చి తెలియజేయాలి అని సలహా ఇచ్చాడు. కాని రెండవ అనుచరుడు ఈ సలహాను అంగీకరించలేదు. ఆపై ఇలా అన్నాడు. నేను ఇక్కడి నుండి తిరిగి వెళ్ళే ప్రసక్తే లేదు. మన నాయకులు ముంజిర్ బిన్ అమర్ వీరమరణం పొందారు. కావున ఆ అనుచరుడు కూడ ముందుకు వెళ్ళి వారితో పోరాడుతూ వీరమరణం పొందారు. రెండవ అనుచరుడు అనగా అమర్ బిన్ ఉమయ్య జమ్రీని ఆ దుష్టులు పట్టుకొని బంధించారు. బహుశా వారిని కూడ హతమార్చేవారు కాని ఆ అనుచరుడు ముజర్ తెగకు చెందినవారు అని తెలుసుకున్నారు. కావున ఆమిర్ బిన్ తుఫైల్ అరబ్ సాంప్రదాయం ప్రకారం ఆ అనుచరుడి నోసలు పై నుండి కొన్ని వెంట్రుకలు కత్తిరించి వారిని విడిచిపెట్టారు. ఆపై ఇలా అన్నాడు. నా తల్లి ముజర్ తెగకు చెందిన ఒక బానిసను విడిచిపెడుతాను అని మ్రొక్కుకున్నది. కావున నేను ఆ మ్రొక్కుకు బదులు విడిచిపెడుతున్నాను అని అన్నాడు. అలా చూసినచో ఆ 70 మంది అనుచరులలో కేవలం ఇద్దరు అనుచరులు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు అమర్ బిన్ ఉమయ్య జమ్రీరజి మరొకరు కఅబ్ బిన్ జైద్. వీరిని ఆ దుష్టులు మృతుడిగా భావించి వదిలి వేశారు.

ఈ బియిరే మవూన్ ఘటన లో వీరమరణం పొందిన అనుచరులలో హజ్రత్ అబూబకర్ రజి గారి స్వతంత్ర బానిస, ఇస్లాం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగశీలి ఆమిర్ బిన్ ఫహీర కూడ ఉన్నారు. వారిని జబ్బార్ బిన్ సల్మా అనే వ్యక్తి హతమార్చినాడు. ఆ సమయంలో వారి నోటి నుండి ఫుజ్‌తు వల్లాహి అనే పదాలు వెలువడ్డాయి. అనగా అల్లాహ్ ప్రమాణం! నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. జబ్బార్ ఇలా తెలిపారు. నేను ఆ పదాలను విని చాలా ఆశ్చర్యపోయాను. నేను ఆ వ్యక్తిని హత్య చేశాను. అతడు మాత్రం నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను అని పలుకుచున్నాడు. ఇదేమిటి?. ఆ తరువాత నేను ప్రజలతో ఇలా ఎందుకు పలికాడు ? అని అడుగగా, ముసల్మానులు దైవ మార్గంలో ప్రాణాలు అర్పించడాన్ని అన్నిటి కంటే గొప్ప విజయంగా భావిస్తారు అని తెలిసింది. కావున ఈ విషయం నన్ను చాలా ప్రభావితం చేసింది. కావున ఆ ప్రభావం వలనే చివరికి అతడు ఇస్లాంను స్వీకరించాడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులకు రజిఈ మరియు బియిరే మవూన ఘటనలను గూర్చి ఒకే సమయంలో సమాచారం అందినది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా బాధపడ్డారు. ఎంతగా బాధపడ్డారనగా, కథనాల ప్రకారంగా చూసినచో అంతటి బాధ గతంలో ఎన్నడు కలుగలేదు. ఆ తరువాత కూడ ఎన్నడు కలుగలేదు. నిజానికి చూసినచో సుమారు 80 మంది అనుచరులను మోసపూరితముగా ఇలా అకస్మత్తుగాహత్య చేయబడడం, అనుచరులు కూడ అధికులు ఖుర్‌ఆన్‌ను కంఠస్థం చేసినవారు కావడం, ఒక పేద మరియు నిస్వార్థ వర్గానికి చెందిన వారు కావడం వలన చాలా బాధ కల్గింది. అరబ్‌కు చెందిన కౄరత్వంను , సాంప్రదాయంను చూసినచో ఇది


**<u>నూరుల్ ఇస్లాం శాఖ:</u>**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

సాధారణమైన ఘటన కాదు. నిజానికి చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ సమాచారం తెలియడంతో ఒక విధముగా 80 మంది కుమారుల మరణ వార్తను విన్నదానికి సమానంగా నిలిచింది. అంతకు మించి కూడ అయి ఉండవచ్చును. ఎందుకనగా ఆ ఆధ్యాత్మిక మానవుని కి ఆధ్యాత్మిక అనుబంధం ఎక్కువ ప్రీతిగా ఉంటుంది. ఒక ప్రాపంచిక వ్యక్తికి ప్రాపంచిక అనుబంధంతో ఉన్నదాని కంటే ఎక్కువగా ఉంటుంది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఘటన తప్పకుండా చాలా ఎక్కువ బాధను కల్గించి ఉంటుంది. కాని ఇస్లాంలో ఏది ఏమైన కూడ సహనంను పాటించమనే ఆదేశం ఉన్నందున హుజూర్ (స) ఆ వార్తను వినగానే ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించారు. ఆ తరువాత ఈ పదాలను పలుకుతూ మౌనంగా ఉండిపోయారు. హాజ అమరు అబి బర్రాఅ వ ఖద్ కుంతు లిహాజ కారిహాన్ ముతఖవ్విఫన్ అనగా ఇది అబూ బరాఅ చేసిన పనికి ఫలితము. లేనిచో నేను ఈ అనుచరులను పంపించుటకు ఏ మాత్రం ఇష్టపడేవాడిని కాదు. నజద్ ప్రజలపై నాకు ముందు నుండే నమ్మకం లేదు. ”

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మిర్జాబ బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 517-521)

తదుపరి ప్రస్తావన హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా రజి గారిది. వారు రజి బనూ మాలిక్ బిన్ హసల్ బిన్ ఆమిర్ బిన్ లూయి తెగకు చెందినవారు. కొందరి ప్రకారం వారు రజి బనూ ఆమీర్ తెగకు మిత్ర పక్షకులు. వారు రజి ఫారిస్ ప్రజలకు చెందినవారు. వీరు యమన్‌కు చేరుకొని జీవించసాగారు.

(ఉసదుల్ ఘాబా, ఫి మాఅరుఫతుస్సహాబ భాగం 2, పుట 427, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఆమిర్ బిన్ సఅద్ తన తండ్రి సఅద్ బిన్ అబీ వఖాస్‌ను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా సందర్భములో నా అనారోగ్య స్థితిని పరామర్శించుటకు వచ్చారు. ఆ సమయంలో నేను మరణ సమీపంనకు చేరుకున్నాను. నేను ఇలా విన్నవించుకున్నాను ఓ రసూలుల్లాహ్ (స)! నా కల్గుతున్న తీవ్రమైన బాధను మీరు చూస్తూనే ఉన్నారు. నా సంపన్నుడను. నాకు వారసురాలిగా నా ఒక్కగానొక్క కుమార్తె తప్ప మరెవరు లేరు. కావున నేను నా సంపదలో 2/3 వంతును దానధర్మాలు చేయవచ్చునా? అని అడిగాను. అందుకు హుజూర్ (స) చేయకూడదు అని అన్నారు. అప్పుడు నేను మరల నా సంపదలో సగ భాగాన్ని దానధర్మాలు చేయవచ్చునా? అని అడిగాను. అందుకు హుజూర్ (స) చేయకూడదు. 1/3ను దానధర్మాలు చేయవచ్చును. అది కూడ ఎక్కువ అవుతుంది అని అన్నారు. మరల ఇలా అన్నారు. మీ వారసులను ఉన్నతమైన స్థితిలో వదిలి వెళ్ళుము. వారిని పేదవారిగా వదిలి వెళ్ళకుము. ఇతరుల ముందు యాచించడం మంచిది కాదు. అల్లాహ్ ప్రీతి కొరకు నీవు ఏమియు ఖర్చు చేసినా కూడ నీకు అందుకు ప్రతిఫలము లభిస్తుంది. నీవు ప్రేమతో నీ భార్యకు ఒక ముద్ద అన్నం తినిపించినా కూడ అందుకు ప్రతిఫలము లభించును.

వారు మరల ఇలా తెలిపారు. నేను మరల విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ (స)! నేను నా మిత్రులను ఇక్కడే వదిలి వెళ్ళుతానా? అనగా ఇక్కడే మరణిస్తానా?. అందుకు హుజూర్ (స) నీవు ఇక్కడే ఉండిపోవు. కాని నీవు చేయు అల్లాహ్ ప్రీతిని నీవు కోరుకుంటూ సత్కార్యములు చేసినచో వాటి వలన నీ స్థాయి పెరుగుతుంది. బహుశా నీవు ఇక్కడే ఉండిపోవచ్చును. అనగా ఎక్కువ జీవితం లభించ వచ్చును. అలా వివిధ జాతులు నీ నుండి ప్రయోజనాన్ని పొందవచ్చును. కొన్ని ఇతర నష్టాలను కూడ నీవు పొందవచ్చును. ఆ తరువాత హుజూర్ (స) ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నీవు నా అనుచరుల ప్రస్థానంను పూర్తి చేయుము. వారిని వారి మడమల ద్వారా వెనుదిరుగువారిని చేయకుము. కాని సఅద్ బిన్ ఖౌలా కథకుడు ఇలా తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం బాధను ప్రకటించారు. ఎందుకనగా వారు ప్రస్థానం తరువాత మక్కాలో చనిపోయారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. సఅద్ బిన్ ఖౌల మక్కా మృతి చెందాడు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చింతించేవారు.

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

ఇందుకు గల కారణం ఎవరైతే మక్కా నుండి ప్రస్థానం చేశారో వారు తిరిగి మక్కా రావడంను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడేవారు కాదు. అదే విధముగా హజ్ మరియు ఉమ్రాకు వచ్చికూడ ఎక్కువ రోజులు మక్కాలో ఉండడాన్ని కూడ ఇష్టపడేవారు కాదు.

(సహి ముస్లిం కితాబుల్ వసియ్యతు, బాబుల్ వసియ్యతు బిస్సాలిస్, హదస్ 4209) (అత్తబ్ఖాతుల్ కుబ్రా భాగం 3, పుట 312, సఅద్ బిన్ ఖౌలా రజి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఇస్మాయిల్ బిన్ ముహమ్మద్ బిన్ సఅద్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాయిబ్ బిన్ ఉమైరుల్ ఖారికి ఒకవేళ సఅద్ బిన్ ఖౌలా మక్కాలో మృతి చెందినచో వారిని మక్కాలో సమాధి చేయకండి అని ఆదేశించారు.

(అల్ అసాబ, సంపుటి 3, పుట 21, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిను గూర్చి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు. ఒకవేళ వీరు మక్కాలో మృతి చెందినచో వారిని మక్కాలో సమాధి చేయకూడదు.

(సబీలుల్ హుదా వ ర్రిషాద్, భాగం 8, పుట 485, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

హజ్రత్ సఅద్ బిన్ ఖౌలా రజి హజ్జతుల్ విదా సందర్భములో మృతి చెందినప్పుడు వారి భార్య గర్భిణితో ఉండెను. వారి మృతి చెంది చాలా రోజులు కాక ముందే ఆమే ఒక కుమారుడినికి జన్మనిచ్చింది. మృతి చెందిన కొన్ని రోజులకే ప్రసవించినది. ఆ మహిళ ప్రసవ దినములను పూర్తి చేసుకున్న తరువాత మరల నిఖా సందేశాన్ని పంపేవారి కోసం అలంకరించుకోసాగింది. వారి వద్దకు అబూ సనాబిల్ బిన్ బఅకక్ ఇతడు బనీ అబ్దుద్దార్‌కు చెందిన వ్యక్తి వచ్చాడు. బఅకక్ ఆ మహిళతో నీవు అలంకరించుకుంటున్నావు ఎందుకు? మరల పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావా? అని అడిగాడు. అల్లాహ్ ప్రమాణం! ఎప్పటి వరకైతే నీవు నాలుగా నెలల 10 రోజుల వ్యవధిని పూర్తి చేయవో అప్పటి వరకు నీవు పెళ్ళి చేసుకోకూడదు అని అన్నాడు. సుబయిఅ ఇలా తెల్పినది. అతడు నాతో అలా అన్నందున నేను సాయంత్రం వేళ దుస్తువులుధరించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. హుజూర్ (స)ను ఈ విషయంను గూర్చి అడిగాను. అందుకు హుజూర్ (స) ప్రసవించిన తరువాత అనుమతి లభించును అని ఫత్వా ఇచ్చారు. అంతేగాకుండా ఒకవేళ నాకు ఇష్టమున్నచో వివాహం చేసుకోవచ్చునని నాకు అనుమతిని కూడ ఇచ్చారు.

(సహి ముస్లిం, కితాబుత్తలాఖ్, బాబ్ అన్‌ఖజా ఇద్దతు ముతవప్ఫి అన్‌హా... హదీస్ 3722) (ఇస్తియాబ్ సంపుటి 4, పుట 1859, ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992)

కొన్ని సమస్యలకు కూడ ఇందులో సమాధానం గలదు. తదుపరి ప్రస్తావన హజ్రత్ అబూల్ హైషమ్ బిఇన్ అత్తయిహాన్ గారిది. వీరి ప్రస్తావన ఏమిటనగా వీరి సోదరుని పేరు హజ్రత్ ఉబైదహ్ బిన్ ఉబైదహ్ లేదా హజ్రత్ అతీక్ బిన్ తైహాన్‌గా పొందుపర్చడం జరిగింది. వీరు ఉహద్ యుద్ధంలో అమరులైనారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, భాగం 3, పుట 341-343, ప్రచురణ దారుత్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబుల్ హైషమ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నేను నా తెగలో అందరి కంటే ముందుగా బైఅత్ చేయువాడిని కావున నేను ఏ విధముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయాలి? అని అడిగాడు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ విధముగానైతే బనీఇస్రాయీలు మూసా బైఅత్ చేశారో అదే విధముగా మీరు కూడ నా బైఅత్ చేయండి.

(మాఅరుఫతుస్సహాబ, లి అబి నయీం సంపుటి 4, పుట 196, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబుల్ హైషమ్ రజి

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మరియు హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజిలను బనీ అబ్దుల్ అష్అల్ తెగవారిపై పర్యవేక్షకులుగా నియమించారు.

(అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, భాగం 7, పుట 365, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1995)

వారు రజి యుద్ధంలో రెండు ఖడ్గాలను వ్రేలాడదీసుకునేవారు. ఈ కారణం చేత వారికి జు సఫ్ఫైన్ అని పేరు పడింది.

(అల్ ఇస్తియాబ్, భాగం 2, పుట 477, దారుల్ జీల్ బెహారూత్ 1992)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు. సఫ్ఫైన్ యుద్ధంలో వీరు హజ్రత్ అలీ రజి పక్షములో యుద్ధం చేస్తూ చేస్తూ వీరమరణం పొందారు.

(సీరతు ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 230)

తదుపరి ప్రస్తావన హజ్రత్ ఆసిం బిననిం సాబిత్ రజి గారిది. హజ్రత్ ఆసీం రజి గారి ఒక కుమారుడి పేరు ముహమ్మద్. ఈ కుమారుడు హిందా బిన్త్ మాలిక్ ద్వార జన్మించాడు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ భాగం 3, పుట 352, ఆసిం రజి బిన్త్ సాబిత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990)

ఉహద్ యుద్ధంలో ఏ అనుచరులైతే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో ఉన్నారో వారిని గూర్చి ఒక సూక్తిని విశ్లేషించుతూ హజ్రత్ ఖలీఫ రాబిఅ రహ్మ ఇలా తెలిపారు. హజ్రత్ ఇమాం రాజి 14 మందిని గూర్చి ఖచ్చితమైన సాక్ష్యాన్ని ఇచ్చారు. వారి ఒక్కొక్కరి పేర్లు ప్రస్తావించుతూ వారు అక్కడ ఉన్నారని తెలిపారు. వారు ఎలాంటి పరిస్థితులలో కూడ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వీడి ఉండలేదు. వారి పేర్లను చూసినట్లయితే వారిలో ముహాజిర్లుగా హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజి... షియ్యా వర్గీయులు మాత్రం కేవలం హజ్రత్ అలీ రజి ఒక్కరే ఉన్నారి తెల్పుతుంటారు. కాని హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ అబ్దు
అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వకాస్ రజి, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిలు కాగా, అన్సారులలో ఖబ్బాబ్ బిన్ మంజిర్ రజి, హజ్రత్ అబూ దుజాన రజి, హజ్రత్ ఆసిం బిన్ సాబిత్ రజి, హజ్రత్ హారిస్ బిన్ సిమ్మ రజిలు ఉన్నారు. బహుశా హజ్రత్ సుహైల్ బిన్హునైఫా రజి, అదే విధముగా హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి, హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజిలుకూడ ఉన్నారు. మరొక ప్రస్తావన ఇలా కూడ గలదు. 8 మంది మరణించుటకు వెనుకాడబోమని ప్రతిజ్ఞ చేసినవారు కూడ ఉన్నారు. వారిలో ముగ్గురు ముహాజిర్లు, ఐదుగురు అన్సారులు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయమేమనగా ఆసయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సైనికుల అవసరం ఉన్నది కావున ఈ ఎనమిది మంది తమ ప్రాణాలను అర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వారిలో ఒక్కరు కూడ వీరమరణం పొందలేదు. ఇది అల్లాహ్ తాలా వారి మహత్యము ద్వారా కాపాడినాడు అనడానికి ఒక గట్ట నిదర్శనం.

(దర్సుల్ ఖుర్ఆన్, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్, 20 ఫిబ్రవరి 1994, )

తదుపరి ప్రస్తావన హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ అన్సారి రజి గారిది. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. బదర్ యుద్ధ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా 100 మగ ఒంటెలు, 100 ఆడ ఒంటెలు, రెండు గుర్రాలు ఉన్నాయి. వాటిలో ఒకదానిపై హజ్రత్ మిఖ్దాద్ బమిన్ అస్వద్ రజి స్వారిచేయగా, మరొకదానిపై హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మరియు హజ్రత్ సుహైల్ బిన్ హునైఫ్ రజిలు స్వారి చేశారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఆ ఒంటెలపై ఒంతుల వారిగా ప్రయాణించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి, హజ్రత్ మర్సద్ బిన్ అబీ మర్సద్ ఘని రజి వీరు హజ్రత్ హంజా బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజికు మిత్రపక్షకులుగా ఉండేవారు. వీరందరు వంతుల వారిగా ఒక ఒంటెపై ప్రయాణించారు.

(ముఅజముల్ అవ్సత్,లిత్తిబ్రానీ, భాగం 5, పుట 324, హదీస్ 5438, దారుల్ హరమైన్ బెహారూత్ 1995)

ఉహద్ యుద్ధంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సమీపంలో ఉన్నవారిలో హజ్రత్ సుహైల్ బిన్ హునైఫా రజి గారి పేరు కూడ ప్రస్తావనకు వస్తుంది.

యుసైర్ బిన్అమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక సారి హజ్రత్ సుహైల్ బిన్ హునైఫా రజి సన్నిధికి నేను చేరుకొన నాకు ఏదైన హదీస్ ఖారిజీ వర్గానికి చెందిన వారిని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నీవు విన్న దానిని నాకు వినిపించుము అని విన్నవించుకున్నాను. అందుకు వారు ఇలా తెలిపారు. నేను నీకు కేవలం నేను విన్నంత మాత్రమే తెలియజేస్తాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక జాతిని గూర్చి ప్రస్తావించుచుండగా నేను విన్నాను. వారు అక్కడి నుండి బయలు దేరుతారు. వారు ఇరాక్ వైపు సైగా చేశారు. వారు ఖుర్ఆన్ ను పారాయణం చేస్తారు, కాని వారి గొంతు దాటి క్రిందికి ఆ ప్రభావం చేరుకోదు. వారు ధర్మము నుండి వేట కోసం బాణం వెళ్ళినట్లుగా వెళ్ళిపోవుదురు. కథకుడు మరల ఇలా తెలిపాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి ఏవైన ఆనవాళ్ళను తెలిపారా?. అని నేను వారిని అడిగాను. అంఉకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. నేను ఇంత వరకు మాత్రమే విన్నాను. కావున ఇంతకు మించి నేను ఏమియు చెప్పలేను అని అన్నారు. (మస్నద్ అహ్మద్, సంపుటి 25, పుట 351, హదీస్ సహ్ల్ బిన్ హునైఫా కథనము 15977 మోఅస్ససతుర్రిసాలతు బెహారూత్) వారు విన్న విషయాన్ని మాత్రమే ప్రస్తావించారు. ఇకమీరే అర్థం చేసుకోండి.

ఉమైర్ బిన్ సయిద్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అలీ రజి గారు హజ్రత్ సుహైల్ బిన్ హునైఫా రజి గారి జనాజ నమాజ్ చదువించారు. ఈ క్రమంలో 5 తక్బీరులు పలికారు. అందుకు ప్రజలు ఇవి ఎక్కడి తక్బీరులు అని ప్రశ్నించారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు. ఇతడు సుహైల్ బిన్ హునైఫా రజి బదర్ సైనికులలో ఒకరు. కావున బదర్ సైనికులకు బదరేతర సైనికులపై ప్రాధాన్యత ఉండును. కావున నేను వారి ప్రాధాన్యతను గూర్చి మీకు తెలియజేయాలని భావించాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 360, వ మిన్ బనీ హనష్ బిన్ ఔఫ్, సుహైల్ బిన్ హునైఫా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990) ఎక్కువ తక్బీర్ పలికారు.

తదుపరి ప్రస్తావన హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ రజి గారిది. హజ్రత్ అలీ రజి నాయకత్వంలో హిజ్రి 9వ సంవత్సరం రబీఉల్ ఆఖిర్‌లో బత్రఫ్ బనూ తయ్యి యుద్ధం జరిగింది. ఆ యుద్ధంను గూర్చి ఇలా వ్రాసారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికు 150 మంది తో బనీతయ్యికి చెందిన విగ్రహాల భవనాన్ని కూల్చివేయడానికి పంపించారు. బని తయ్యి ప్రాంతం మదీనాకు తూర్పు దిక్కున ఉన్నది. హుజూర్ (స) ఈ యుద్ధం కోసం హజ్రత్ అలీ రజి కోసం ఒక నల్లటి పతాకమును లేదా తెల్లటి రంగుతో కూడిన ఒక చిన్న పతాకమును సిద్ధం చేసి ఇచ్చారు. హజ్రత్ అలీ రజి ఉదయం వేళ హాతిమ్ ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించారు. వారి విగ్రహాల స్థావరాన్ని కూల్చివేశారు. హజ్రత్ అలీ రజి బనీ తయ్యి ప్రజల నుండి యుద్ధ సంపద మొత్తాన్ని మరియు ఖైదీలను తీసుకొని మదీనాకు తిరిగి వచ్చారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా భాగం 2, పుట 124, సిరియా అలీ బిన్ అబూ తాలిబ్ ఇలల్ ఫలస్ సనము తయ్యిల్ యహదమ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహారూత్ 1990) (మోఅస్ససతు కషాఫ్ ఇస్తిలాహాత్ అల్ ఫనూన్ వల్ ఉలూమ్ సంపుటి 1, పుట 19 మక్తబ లిబ్నాన్ నాషరూన్బెహారూత్ అజ్ మక్తబతు షామిలతు)

ఈ యుద్ధంలో పతాకమును హజ్రత్ జబ్బార్ బిన్ సహ్‌రా రజి పట్టుకున్నారు. ఈ యుద్ధంలో హజ్రత్ అలీ రజి తన మిత్రులను సలహా కోరారు. హజ్రత్ జబ్బార్ బిన్ సహ్‌ర రజి ఇలా సలహా ఇచ్చారు. మనం రాత్రివేళ మన ఒంటెలపై, గుర్రాలపై ప్రయాణించుదాం. ఉదయం కాగానే వారిపై దాడి చేద్దాం. హజ్రత్ అలీ రజికు ఈ సలహా చాలా నచ్చింది. (తారీఖు దిమిష్కుసుల్ కబీర్ సంపుటి 73, పుట 146,

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

సఫాన బిన్త్ హోతిముల్ తాయిఫీ, దారుల్ అహ్యాయ అత్తారసుల్ అరబి, బెహ్‌రూత్ 2001) (ఇమ్రుఅల్ అస్మా భాగం 2, పుట 45-46, ప్రచురణ దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1999)

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎడమవైపు నిలబడి యున్నాను. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పట్టుకొని కుడివైపుకు నిలబెట్టినారు. ఆ తరువాత హజ్రత్ జబ్బార్ బిన్ సఖ్ర రజి వచ్చారు. హుజూర్ (స) మా ఇరువురిని తమ వెనకాల నిలబెట్టుకున్నారు.

(అల్ ఇస్తియాబు ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 302, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2010)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమైర్ బిన్ అబీ వఖాస్ రజిను అమర్ బిన్ అబ్దువద్ హతమార్చినాడు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 110-111, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మరొక కథనములో హజ్రత్ ఉమైర్ బిన్ అబీ వఖాస్ రజిను ఆస్ బిన్ సయీద్ రజి హతమార్చినట్లు గలదు.

(అల్ బిదాయతు వన్నిహాయతు, భాగం 5, పుట 252, ప్రచురణ దారుల్ హిజర్ బెహ్‌రూత్ 1997)

ఈ ప్రస్తావన హజ్రత్ ఉమైర్ బిన్ అబీ వఖాస్ రజి గారిది కొనసాగుతుంది. సఖర్ రజిగారి ప్రస్తావన ముగిసిపోయింది. వారి ప్రస్తావనలో వారిని అమర్ బిన్ అబ్దుద్ రజి హతమార్చిన విషయం ఉండెను. మరొక కథనంలో హజ్రత్ ఉమైర్ బిన్ అబీ వఖాస్ రజిను ఆసిం బిన్ సయీద్ హతమార్చినట్లు గలదు.

తదుపరి ప్రస్తావన హజ్రత్ ఖుత్‌బియా రజి గారిది. ఒక కథనములో ఈ విధముగా గలదు. హిజ్రి 9వ సంవత్సరములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తోడుగా 20 మందిని ఇచ్చివారిని ఖషఅమ్‌తెగకు చెందిన ఒక వర్గంవైపు పంపించారు. వారు తబాల అనే ప్రాంతంలో ఉండేవారు. హుజూర్ (స) వారికి ఇలా ఆదేశాలు జారి చేశారు. వారిపై ఒక్కసారిగా దాడి చేయండి. ఈ అనుచరులు 10 ఒంటెలపై ప్రయాణమైనారు. వాటిపై వారు వంతుల వారిగా ప్రయాణించేవారు. వారు ఒక వ్యక్తిని పట్టుకొని వివరాలు సేకరించడానికి ప్రయత్నించగా అతడు మూగవాడిలా నటించాడు. ఆ తరువాత సమయంను చూసి గట్టిగట్టగా అరుస్తూ తమ తెగవారిని హెచ్చరించసాగాడు. అందువలన వారు అతడిని హతమార్చినారు. ఆ తరువాత హజ్రత్ ఖుత్‌బా రజి మరియు వారి మిత్రులు అవకాశం కోసం ఎదురు చూండసాగారు. ఆ తెగవారు నిద్రించినప్పుడు వీరు ఒక్కసారిగా దాడి చేశారు. ఆ క్రమంలోకూడ భీకర యుద్ధం జరిగింది. ఇరు పక్షాలలో చాలా మంది తీవ్రముగా గాయపడ్డారు. హజ్రత్ ఖుత్‌బా రజి అనేక మందిని హతమార్చినారు. ఆ తరువాత వారి పశువులు, మేకలు, మహిళలను మదదీనాకు తీసుకవచ్చారు. యుద్ధ సంపదలో 5వ భాగం తీసిన తరువాత మిగిలిన సంపదను పంచుకోగా ప్రతి ఒక్కరిక నాలుగు ఒంటెలు వచ్చాయి. ఒక్క ఒంటే 10 మేకలతో సమానంగా భావించబడేవి.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి ఇ2, పుట 122-123, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఇమాం బాఖీ ఇలా తెలిపారు. హజ్రత్ ఖుత్‌బా బిన్ ఆమిర్ రజి ఏ ఒక్క హదీస్‌ను ఉల్లేఖించలేదు. (ముఅజము స్సహాబ లిల్ బఖ్వీ సంపుటి 5, పుట 66, మక్తబ దారుల్ బయాన్ కువైత్)

మొత్తానికి అనుచరుల ప్రస్తావన ఇంతటితో ముగిసింది.

దీనితోపాటుగా నేను పాకిస్తాన్ అహ్మదియ్యుల కోసం దుఆ చేయమని కోరుతున్నాను. వారిపై వచ్చిన కఠిన పరిస్థితులను సులువు చేయమని అల్లాహ్ తాలాతో దుఆ చేయండి. న్యాయబద్ధముగా వ్యవహరించాలని, చట్టాలను అమలు చేయాలని అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేఉతో చేయునట్టి దౌర్జన్యాలను ఆపివేయాలని లేదా వారిని శిక్షించమని దుఆ చేయండి.

రెండవ విషయం ఏమనగా బ్రుకీనా ఫాసూ అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. అక్కడ కూడ కఠిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉగ్రవాదులు, తీవ్రవాదుల వ్యవహారం గతంలో మాదిరిగానే ఉన్నది. వారు కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేరుతో దౌర్జన్యానికి పాల్పడుచున్నారు.

అదే విధముగా అల్ దీవుల ప్రాంతాలలో ఉన్నటు వంటి ప్రజల కోసం దుఆలు చేయండి. అక్కడి ప్రభుత్వ అధికారులు, న్యాయస్థానాలు అహ్మదీయులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారిపై దౌర్జన్యం చేస్తున్నాయి. అల్లాహ్ తాలా అందరిని కాపాడుగాకా!.

ప్రత్యేకించి దుఆలు మరియు దాన ధర్మాలపై ఎక్కువ ప్రాధాన్యతను చూపించండి. అల్లాహ్ తాలా వ్యతిరేకుల దుష్టత్వం నుండి ప్రతి ఒక్కరిని కాపాడుగాకా!.

ఇప్పుడు నేను జుమా నమాజ్ తరువాత కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించుతాను. ఇప్పుడు వారి ప్రస్తావన చేయుదును.

మొదటి ప్రస్తావన గౌ॥ రషీద్ అమరులు గారిది. వీరు గుజరాత్ రాష్ట్రంలోని గొటరియాల జిల్లాకు చెందిన చౌద్రి బషారత్ అహ్మద్ గారి కుమారుడు. కొంత మంది అహ్మదియ్య శత్రువులు వీరిని 19 ఫిబ్రవరి 23న వీరి ఇంటికి వచ్చి కాల్పులు జరిపి హతమార్చినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు మృతి చెందునాటికి 70 సంవత్సరాలకు పైబడిన వయస్సు గలదు.

వివరాలలోకి వెళ్ళినచో గౌ॥ ముహమ్మద్ రషీద్ గారు గుజరాత్‌లోని గోట్రాయాల లో గల తమ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. అక్కడ వారు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజల సౌకర్యార్థం ఉచిత హెూమియోపతి డిస్పెన్సరిని నడిపిస్తున్నారు. దాని ద్వారా ఆయా గ్రామీణ ప్రజలు, చుట్టు ప్రక్కల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. ఇద్దరు యువకులు మందులు తీసుకోను పేరుతో వారి ఇంట్లో ఉన్నటు వంటి డిస్పెన్సిరిలోకి ప్రవేశించారు. ఆపై కాల్పులు జరిపారు. కాల్పులు జరిపిన వారు ఖుర్‌ఆన్ హాఫిజ్‌లు అని కూడ తెల్పుచున్నారు. తూటలలో ఒక తూట అమరుని నోసలుకు తగిలింది. అందువలన ముహమ్మద్ రషీద్ గారు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన జరిగిన తరువాత హంతకులు పారిపోయారు. అమరుడి ఒక సేవకుడు ఘటన జరిగిన కొంత సమయానికి అక్కడికి చేరుకోగా ఈ ఘటన గూర్చి తెలిసిందిద. ఆ ఘటనను గూర్చి స్థానికి పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయడమైనది. మరల ఇలా తెలిపారు. ఆ ఇద్దరు హంతకులలో ఒక హంతకుడి శవం ప్రక్కన ఉన్నటు వంటి పొలాలలో లభించింది. అతడు హాఫిజే ఖుర్‌ఆన్ అని తెల్పుచున్నారు. అతని మరణంను గూర్చి కూడ పోలీసుల దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రెండవ హంతకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ కనీసం పోలీసులు అరెస్టు చేశారు.

మృతుని కుటుంబంలో అహ్మదియ్యత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మున్షి సుల్తాన్ ఆలం రజియల్లాహ్ తాలా అన్‌హు ద్వారా చేరుకున్నది. వీరు కూడ గుజరాత్ లోని గొట్రియాల జిల్లాలోనే ఉండేవారు. స్థానికి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించేవారు. వారు గోట్రియాల నుండి 1906లో ఖాదియాన్‌కు చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభప్రదమైన హస్తముపై బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. అమరుడు 10వ తరగతి తరువాత ఆర్మీలోకి వెళ్ళారు. కొన్ని సంవత్సరాల తరువాత ఆర్మీని వీడారు. ఆ తరువాత కొంత కాలానికి 84, 85లో నార్వేకు తమ కుటుంబంతో సహా వలస వెళ్ళిస్థిరపడ్డారు. నార్వే పౌరుసత్వం లభించినప్పటికి 2008లో తిరిగి తమ తాత ముత్తాల స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఆ తరువాత కూడ నార్వే వస్తూ పోతూ ఉండేవారు. తమ స్వగ్రామంలో వ్యవసాయంతో పాటుగా స్థానిక ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచిత హెూమియో పతి డిస్పెన్సరిని తెరిచారు. ఈ డిస్పెన్సరి వారి తుది శ్వాస వరకు కొనసాగింది. అమరుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరమరణం పొందు సమయానికి అమరుడు గొట్రియాల జమాఅత్‌లో సెక్రటరి ఇస్లాహ్ వ ఇర్షాద్‌గా సేవలందిస్తున్నారు. ఎంతో కలగొలుపు తత్వం, అభిమానించేవారు. ప్రతి ఒక్కరితో స్నేహం మనవారు అనే విధముగా వ్యవహరించేవారు. మానవ సేవా దృక్పథం ఎక్కువగా కనిపించేది. మతాలు, కులాలను పట్టించుకోకుండా అవసరం ఉన్నవారిని ఆర్థికముగా, సామాజికముగా ఆదుకునేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం ఉండేది. ఆతిథ్య మర్యాద చాలా అధికముగా ఉండేది. ప్రత్యేకించి కేంద్రీయ ప్రతినిధులకు ఆతిథ్య మర్యాదలు చేయడంలో ముందుండేవారు. క్రమం తప్పకుండా నమాజులు సల్పేవారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించేవారు.

వారి సోదరుడి కుమారుడు రాఫిఅ అహ్మద్ అయివరి కోస్టులో మురబ్బిగా కొనసాగుతున్నారు. వారు ఇలా తెలిపారు. అమరుడు అందరి ప్రేమాభిమానాలను చురగొన్న టు వంటి వ్యక్తులు. మానవ సేవా దృక్పథం చాలా అధికముగా ఉండేది. పైగా చాలా గొప్ప ప్రచార కర్త. చాలా సాధారణమైన జీవితాన్ని జీవించేవారు.



అల్లాహ్ తాలా వారి చేతిలో స్వస్థతను కల్పించాడు. క్రమం తప్పకుండా జుమా ప్రసంగాలను వినేవారు. సెక్యూరిటి పరంగా చాలా జాగ్రతగా ఉండేవారు. కొన్ని రోజుల క్రితం అమరుని శ్రీమతి పర్వీన్ అఖ్తర్ సాహెబా నార్వేలో ఒక కలను చూశారు. అమరుడిపై ఎవరో దాడి చేశారు, వారిని హతమార్చాలని చూస్తున్నారు. కావున వారు జాగ్రత ఉండమని వారికి చెప్పారు. ఈ అమరుడు తమ జ్ఞాపకార్థం శ్రీమతి పర్వీన్ అఖ్తర్‌తో పాటుగా ఇద్దరు కుమారులు 5గురు కుమార్తెలను వీడి వెళ్ళారు. శ్రీమతి నార్వేలో ఉంటున్నారు. వారిలో ఒక కుమార్తె పాకిస్తాన్‌లో మిగిలిన వారు వివిధ దేశాలలో ఉంటున్నారు.

ముబల్లిఘ్ ఇంచార్జ్ నార్వే షాహిద్ మహ్మూద్ కాహ్‌ల్వీ గారు ఇలా వ్రాసారు. ఎంతో సున్నిత స్వాభావం గలవారు, సాధారణ మనస్థత్వం గలవారు. నార్వేలో హోమియోపతి మందులతో పాటు మానవ సేవా కార్యక్రమాలను నిర్వహించేవారు. ఇప్పుడు రిటైర్మెంట్ తరువాత సుమారు 12 నుండి 13 సంవత్సరాలుగా పాకిస్తాన్‌లోని తమ స్వగ్రామంలో నివాసం ఉంటూ ప్రజలకు సేవలు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో అప్పుడప్పుడు నార్వేకు కూడ వస్తూ పోతూ ఉండేవారు. అల్లాహ్ తాలా వారి చేతిలో స్వస్థతను కల్పించాడు. రోగులకు సహాయం చేయడం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. రోగుల ఇళ్ళకు వెళ్ళి కూడ మందులు పంపిణి చేసి వచ్చేవారు. వారి శ్రీమతి వారికి చాలా ప్రియమైనది. వారు ముందుగా బైఅత్ చేయలేదు. అలా అని తన భర్తను వ్యతిరేకించేవారు కాదు. పైగా తమ పిల్లలందరి పెళ్ళిల్లు అహ్మదియ్య కుటుంబాలలోనే చేశారు. చివరి సారిగా వారు అక్టోబర్ 2018లో నార్వేకు వెళ్ళి వారి శ్రీమతితో బైఅత్ చేయించారు. ఆ తరువాత నా శ్రీమతితో బైఅత్ చేయించడం కోసమే నేను నార్వే వచ్చాను అని తెలిపారు. పాకిస్తాన్‌లో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని తెలిపేవారు. భయపెట్టేవారు. అయినా కూడ అక్కడ చాలా మంది పేదవారు ఉన్నారు. ప్రజలు మందులను కొనుగోలు చేయి స్థితిలో లేరు. కావున నా వలన పేదవారికి ఉచితముగా వైద్యం అందుచున్నది. వారికి సహాయం లభిస్తున్నది. నాకు మరణంను గూర్చి ఎలాంటి భయము లేదు. ఒకరోజు తప్పకుండా మరణం వస్తుంది అని అనేవారు. అహ్మదియులు సేవలు చేస్తూనే ఉంటారు. మానవ సేవా చేయాలని (కోరుకుంటారు) ధైర్యముగా చేస్తుంటారు. అల్లాహ్ తాలా మృతుడు ముహమ్మద్ రషీద్ అమరుడిని మన్నించుగాకా! కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి పిల్లలకు, శ్రీమతికి సహనంను , ఓదార్పును కల్గించుగాకా!.

రెండవ ప్రస్తావన ఇరువురిది. ఒకరు అమాని బస్సామ్ ముజ్‌లావి గారిది. మరియు అజీజం సలహ్ అబ్దుల్ ముఅయ్యిన్ ఖతైష్ గారిది. వీరు టర్కిలోని ఇస్కందరూన్‌కు చెందినవారు.

మురబ్బి సిల్‌సిలా మరియు సదర్ జమాఅత్ గార్లు ఇలా వ్రాసారు. ఫిబ్రవరి 6వ తేది 2023న రెండు పెద్ద పెద్ద భూకంపాలు వచ్చాయి. వారిలో ఇద్దరు అహ్మదీయులు మృతి చెందారు. వారు ఇరువురు తల్లికుమారులు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు తప్ప మిగిలిన అహ్మదీయులందరు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సురక్షితముగా ఉన్నారు. కాని కొంత మందికి చిన్న చిన్న గాయాలైనాయి.

మృతులలో 23 సంవత్సరాల సిరియా దేశ అహ్మదియ్య మహిళ అమాని బసామ్ ముజ్‌లావి గారిది ఇస్కేందరూన్ జమాఅత్‌కు చెందినవారు. వీరు అబ్దుల్ ముఅయిన్ ఖుతైహి గారి శ్రీమతి. పైగా ఇస్కేందరూన్ జమాఅత్ సదర్ గారైన షలమా ఖుతైషా అబూ ఖాలిద్ గారి కోడలు. అమాని గారు రెండు నెలల క్రితం నత భర్తతో కలిసి బైఅత్ చేశారు. వారి మామగారు సలహ్ ఖుతైషా గారు ఇలా తెలిపారు. భూకంపానికి ఒక రోజు ముందు వారు అమాని గారిని నీవు మీ కుటుంబ సభ్యులకు బైఅత్ చేసిన విషయాన్ని చెప్పినావా? అని అడిగారు. అందుకు అమాని గారు అవును చెప్పాను అని సమాధానం ఇచ్చారు. నేను మా తల్లిదండ్రులకు నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విషయాన్ని తెలిపాను అని చెప్పారు. సలహ్ గారు ఇలా తెలిపారు. అమాని గారు ఈ విషయంలో చాలా ఆనందంగా ఉన్నారు. అనగా వారి తల్లిదండ్రులు అమానిగారు అహ్మదియ్యత్‌ను స్వీకరించినా కూడ ఎలాంటి వ్యతిరేకతకు పాల్పడలేదు. వ్యతిరేకించలేదు. వారికి తోడుగా మూడు సంవత్సరాల కుమారుడ సలహ్ కూడ మృతి చెందాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు ఇరువురు శిథిలాల క్రింద అణిగి చనిపోయారు. వారిని రెండు రోజుల తరువాత బయటికి తీశారు. అప్పటి వరకు వారు మృతి చెందారు. అమాని గారు తమ జ్ఞాపకార్థంగా భర్త అబ్దుల్ ముఅయిన్ ఖుతైషా మరియు 6 సంవత్సరాల కుమార్తె ఉబైరను వదిలి వెళ్ళారు.

శంషొద్దిన్ మాలాబారి కబాబీర్ ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. అమాని గారు వారి భర్త అబ్దుల్ ముఅయిన్ ఖుతైష్ గారి కుటుంబం సిరియా నుండి ప్రస్థానం చేసి టర్కికి వచ్చింది. అమాని గారు చాలా స్వచ్ఛత గల మహిళ. సేవకురాలు. పొదుపు గలవారు. బైఅత్ ప్రాముఖ్యతను గూర్చి తెలుసుకున్న వెంటనే వాట బైఅత్ చేయడంలో ఆలస్యం చేయలేదు. పైగా తన భర్త మరియు తన సోదరులను ప్రోత్సహించారు. మరల ఇలా వ్రాసారు. నా భార్య వారిని గూర్చినాకు ఇలా తెల్పింది. మృతురాలు తమ అత్తవారింటి సభ్యులందరిని సమానంగా చూసుకునేవారు. అందరి పట్ల స్వచ్ఛతను , ప్రేమాభిమానాలను చూపించేవారు. బైఅత్ చేసిన రోజు చాలా సంతోషించారు. మమ్ములను వారు చాలా వినమ్రతతో సాగనంపారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారిని కరుణించుగాకా!.

తదుపరి ప్రస్తావన మఖ్సూద్ అహ్మద్ మునీబ్ మురబ్బి గారిది. వీరు ఫిబ్రవరి 15వ తేదిన గుండెపోటుతో 53 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు.

వారి తండ్రిగారు చౌద్రీ జాన్ ముహ్మద్ గారు 1974లో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. 1991లో జామిఅ అహ్మదియ్య రబ్వాలో ముబష్షిర్ డిగ్రిని పూర్తి చేశారు. ఆ తరువాత నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ ఆధ్వర్యంలో పాకిస్తాన్‌లో అనేక ప్రాంతాలలో సేవలందించారు. 1998 నుండి 2006 వరకు తూర్పు ఆఫ్రికా, కెన్యాలలో కూడ సేవలందించు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత మరల పాకిస్తాన్‌కు వచ్చారు. ప్రస్తుతం వారు మురబ్బి జిల్లా కోయిటా గా సేవలందిస్తున్నారు. వారి తమ జ్ఞాపకార్థం తమ శ్రీమతితో పాటు ఒక కుమారుడు మరియు ఇద్దరు కుమార్తెలను వీడి వెళ్ళారు. నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ గారు ఇలా వ్రాసారు. చాలా స్వచ్ఛత స్వాభిమానం గలవారు. చాలా కృషితో పని చేసే మురబ్బి వారు.

మురబ్బిసిల్‌సిలా కోయిటా అబ్దుల్ వకీల్ గారు ఇలా వ్రాసారు. జీవిత సమర్పితులను చాలా ఎక్కువగా గౌరవించేవారు. మృతుని ఏ విషయం తెలియకపోయినా కూడ నిస్సందేహముగా నన్ను అడిగి తెలుసుకునేవారు. నిజానికి వారి కంటే నా వయస్సు చాలా చిన్నది. మృతుడు కొంత కాలం కెన్యాలో సేవలందించారు. కావున వారి సంభాషణలలో కెన్యాను గూర్చిన ప్రస్తావన అధికముగా వినిపించేది. కెన్యా మరియు కెన్యా ప్రజలు వారి మనస్సులలో నిండి ఉన్నారు. కెన్యా ప్రజలు స్వచ్ఛతలో, ప్రేమాభిమానాలలో ముందుంటారు అన పదే పదే అనేవారు.

ఫరీద్ ముబారక్ మజ్లిస్ ఖాయిద్ గారు ఇలా వ్రాసారు. చాలా మంచి గుణం గలవారు. ధార్మిక అంకిత స్వభావం గలవారు, జమాఅత్ కొరకు తమను తాము అంకితం చేసుకునేవారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు గలవారు. వారు చాలా సినియర్ మురబ్బి అని,. వారి నియామకం కోయిటా జమాఅత్‌లో జరుగుతుందని తెలియగానే అలాంటి వారి అవసరం అధికముగా ఉన్నదని నేను చాలా ఆనందించాను. మరల ఇలా వ్రాసారు. మొదటి సారి కలిసినప్పుడే వారు నా మనస్సును ప్రభావితం చేశారు. జిల్లా కోయిటాలో మొదటి జుమా ప్రసంగాన్ని మస్జిద్‌లో ఇచ్చిన రోజే అందరు వారిని ప్రశంసించారు. చాలా ఆతిథ్య మర్యాదలు చేసేవారు. ప్రతి ఒక్కరిని తమ ఇంటికి పిలిచేవారు. అందరికి సరిగ్గా మర్యాద చేసేవారు. వారి మనస్సులో జమాఅత్ కోసం తపన ఉన్నది. ఆ విషయం వారి కన్నుల ద్వారా తెలుస్తుంది. ఉపన్యాసం చేయునప్పుడు ఉత్సాహభరితంగా, ఉద్వేగంతో కనిపించేవారు. వినేవారి కన్నలలో నుండి కన్నీరు కారిపోయేవి. సమావేశాలు, పర్యటనలలో పాల్గొనేవారు. వారిని కలిసిన ప్రతి ఒక్కరి మనస్సులో జమాఅత్ అభిమానాన్ని నాటేందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నించేవారు. వారికి జమాఅత్ విద్యను గూర్చిన అపార సంపద గలదు. ఎంతో వినయంగా, విధేయతతో ఉండేవారు. అలాంటి వారిని నేను నా జీవితంలో ఇప్పటి వరకు చూడలేదు. మరల ఇలా తెలిపారు. గత జుమా రోజున ఆ తరువాత రోజున వారు మృతి చెందారు. వారి ముఖములో మరొక విధమైన తేజస్సు కనిపించేది. నా చూపు వారిపై పడగానే వారు చాలా అందంగా కనిపించసాగారు. ఈ విషయాన్ని నేను నాజిం సాహెబ్ ఉమూమితో కూడ ప్రస్తావించాను. కాని అదే వారి చివరి జుమా అని మాకు తెలియలేదు. ఆ తరువాత వారు మృతి చెందారు. అల్లాహ్ తాలా మృతున్ని కరుణించుగాకా! మన్నించుగాకా! వారి స్థాయిని పెంచుగాకా! వీరందరి జనాజ నమాజ్‌లను ఇన్శా అల్లాహ్ నమాజ్ తరువాత చదివిస్తాను.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

(2 వ పేజి తరువాత )అత్యంత హీనున్ని లేదా సంఘమును మదీనా నుండి తీసివేయునని అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ప్రకటించెను.”

అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ కుమారుని పేరు హబ్బాబ్. కాని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పేరు మార్చి అబ్దుల్లాహ్ పెట్టిరి.అతడు విధేయుడైన అనుచరుడు. ఈ విషయము అతనికి తెలిసినప్పుడు భయపడుచు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇట్లనెను. ఓ దైవ ప్రవక్త! నా తండ్రి అవమానితుల వలన అతన్ని హతమార్చుటకు మీరు ఆదేశించిరని నేను విన్నాను. మీ నిర్ణయము ఇదే అయినచో ఇప్పుడే నన్ను ఆజ్ఞాపించండి! నేను నా తండ్రి తల నరికి మీ పాదల వద్ద వేయుదును. కాని మీరు మరొకరికి ఈ ఆదేశము ఇవ్వకండి! తద్వారా మూర్ఖత్వ విషయము మరల నా శరీరములో ఉప్పొంగి నా తండ్రి హంతకునికి ఏదేని నష్టము కలిగింతును. దైవ ప్రీతిని కోరుకున్నను నేను నరకములో పడిపోవుదును.

ఈ సందర్భమున దాంబికుల నాయకుడు, ప్రవక్త అవమానితుని కుమారునికి సయ్యిద్నా హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సమాధానము స్వర్ణక్షరాలతో వ్రాయదగినది. వారు అతన్ని తృప్తిపరచి, ఇట్లనిరి. అతన్ని హతమార్చే ఉద్దేశము మాకు లేనే లేదు. మేము మృదువు, ఉపకారముగా నీ తండ్రితో వ్యవహరింతుము. కాని అల్లాహ్ తఆలా స్వయముగా అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అమర్యాదకు శిక్ష అతని కుమారుని ద్వారా ఇచ్చెను. అదెట్లనగా ఇస్లామీయ సైన్యము మదీనా వైపు తిరిగి వచ్చుచుండగా అబ్దుల్లాహ్ తన తండ్రిని దారిలో అడ్డుకొని ఇట్లనెను. దైవ సాక్ష్యముగా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత గొప్పవారు నీవు అత్యంత హీనుడనని అంగీకరించనంత వరకు నేను నిన్ను మదీనాలో ప్రవేశించనివ్వను. తుదకు అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ సయ్యిద్నా హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అత్యంత గౌరవనీయులు నేను అత్యంత హీనున్ని అని అంగీకరించెను. ప్రవక్త అవమానితునికి అల్లాహ్ తఆలా స్వయముగా అతని కుమారుని ద్వారా శిక్ష ఇప్పించెనని ఈ సంఘటనతో స్పష్టమైనది.

అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అంతిమ వ్యాధిలో యున్నప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అతన్ని పరామర్శించుటకు పోయిరి. మీరు ధరించిన మీ చొక్కా నాకు అందించడి! ఇందులోనే నన్ను సమాధి చేయండి! నా అంత్యక్రియ ప్రార్థన చదివించండి! నా కొరకు క్షమాపణ ప్రార్థన చేయండి! అని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ వేడుకొనెను. జీ ఖాద హిజ్రి 9వ సం॥లో (క్రీ॥శ॥ 631)లో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ మృతి చెందెను. రసూలె కరీం సల్లం అతని అంత్యక్రియ ప్రార్థన చదివించుటకు వెళ్లినప్పుడు హ్రజత్ ఉమర్ రజియల్లాహు అన్హు నిలువరించి అతని అమర్యాదలన్నిటిని గుర్తు చేసి దాంబికుల నాయకుడైన వ్యక్తి అంత్యక్రియ ప్రార్థన చదివింతురా! ఇటువంటి వ్యక్తుల కొరకు క్షమాపణ ప్రార్థన చేయకూడదని అల్లాహ్ తఆలా నివారించలేదా అని అనలేదా? అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వుతో ఇట్లనిరి. అల్లాహ్ తఆలా اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ అనగా క్షమాపణ కోరినా కోరకున్నా సమానమే. (అత్తౌబహ్:80) అని నాకు అధికారమిచ్చినాడు. నీవు 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినను నేనెన్నడు క్షమించను. రసూలె కరీం సల్లల్లాహు ఇంకను ఇట్లనిరి. 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినచో అతను క్షమించబడునని నాకు తెలిసినచో నేను అలా చేసేవాడిని. హ్రజత్ ఉమర్ రజియల్లాహు అన్హు దయాసాగరుని కరుణామయ స్ఫూర్తిని తట్టుకోలేక వెనక్కి జరిగిరి. జనాజా తరువాత అతన్ని సమాధిలో దించిరి. అతన్ని తిరిగి పైకి తేవాలని వారు ఆదేశించిరి. తీసిన తరువాత అతని తలను తన ఒడిలో పెట్టుకొని తన ఉమ్మును అతని నోట్లో వేసిన తరువాత అతన్ని సమాధిలో దించాలని ఆదేశించిరి. సమాధి చేసిన తరువాత తిరిగి రాగా అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను. وَلَا تُصَلِّ عَلَىٰ أَحَدٍ مِّنْهُم مَّاتَ أَبَدًا وَلَا تَقُمْ عَلَىٰ قَبْرِهِ (అత్తౌబహ్:84)

గౌ॥ శ్రో॥ అల్లాహ్ తఆలా కోరినచో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ జనాజా చదివించక ముందే పైన సూచించిన సూక్తిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసి, జనాజా ప్రార్థన చదవకుండా నివారించేవాడు. కాని అలా చేయలేదు. కాని ఇందులో ఒక వివేకము యుండెను. ఓ ప్రపంచ వాసులారా! చూడుము! నేను ఎవరిని రహ్మతుల్లిల్ ఆలమీన్ చేసినానో అతన్ని గొప్ప ప్రవర్తనలతో ప్రత్యేకించినాను. అతని కరుణ, గొప్ప ప్రవర్తనలను అంచనా వేయుము. అత్యంత అవమాన పరచు వ్యక్తి కూడ అతని కరుణతో భాగము పొందెనని అల్లాహ్ తఆలా స్వపక్షము, ఇతరులకు చెప్పదలచెను. అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ జనాజా చదవకముందే ఈ ఆదేశము అందియుండినచో సయ్యిద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కరుణ గొప్ప ప్రవర్తనల మహా కాంతి ప్రపంచమునకు తెలిసేది కాదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“సందేశహరుల అన్ని రకాల ప్రవర్తనలు ప్రత్యక్షమై నిరూపితము కావలెనని అల్లాహ్ తఆలా సంకల్పించును. ఈ సంకల్పమునే పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా వారి కాంతివంతమైన జీవితమును రెండు భాగాలలో విభజించును. ఒక భాగము ఇబ్బందులు, ఆపదలలో గడిచిపోవును. అన్ని రకాలుగా బాధకు గురిచేయబడుదురు. ఇబ్బంది పెట్టబడుదురు. తద్వారా కఠిన ఆపదలు రానిదే అసలే బహిర్గతము కాని, నిరూపితము గొప్ప ప్రవర్తనలు ప్రత్యక్షమగును. *(బరాహీనె అహ్మదియ్య - రూహాని ఖజాయిన్ సంపుటి 1 పుట 277-292)*

గౌ॥ శ్రో॥ ఒక అంచనా ప్రకారము ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పవిత్ర ఖుర్ఆన్ 24 రమజాన్ (క్రీ॥శ॥ 20 ఆగస్టు 610) తేదీన అవతరించెను. మక్కా నివాసుల దౌర్జన్యములతో విసిగి వేసారి 28 సిఫర్ హిజ్రి 1 (క్రీ॥శ॥ 622) తేదీన మక్కా నుండి మదీనా ప్రస్థానము (వలస) చేసిరి. సుమారు 12, 13 సం॥లు మక్కా అవిశ్వాసుల అవమానములను, దౌర్జన్యములను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సహనము, ఓర్పుతో భరించిరి. అతి హీనమైన, అసభ్యకరమైన పదములు వారితో అనబడెను. إِنَّكَ لَمَجْنُونٌ (అల్హిజ్ర్:7) అనగా నిశ్చయముగా నీవు పిచ్చివాడవు. మరొకరు ఇట్లనెను. وَقَالَ الْكَافِرُونَ هَٰذَا سَاحِرٌ كَذَّابٌ (స్వాద్: 5) అనగా ఇతడు గొప్ప అబద్ధమాడు మాంత్రికుడని అవిశ్వాసులు అనిరి. ఇంకొకరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అధముడని అనగా మరొకరు సంతానరహితడుని అనిరి. వారు అతి బధాకరమైన మాటలను విని మౌనముగా యుండేవారు. సహనము పాటించేవారు. మక్కా అవిశ్వాసుల అమర్యాద వ్యవహారమును తెలుసుకొనుటకు అనేక సంఘటనల నుండి కేవలం రెండు సంఘటనల ప్రస్తావన అనివార్యము. ఇస్లాం చరిత్ర, జీవిత కథల పుస్తకములలో ఇట్లు ప్రస్తావన గలదు. ఒక రోజు మక్కాలో సయ్యిద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా సమీపములో సఫా పర్వతముపై కూర్చొని యుండిరి. అప్పుడు అక్కడి నుండి అబూజహల్ వెళ్లుచుండెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అతడు అకారణంగా దూషించడం మొదలు పెట్టెను. అతడు దూషించుచుండెను. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా వినుచుండిరి. ఎలాంటి ప్రతిస్పందనను వ్యక్తపరచలేదు.

హ్రజత్ హంజ గారి ఒక బానిస ఇదంతా చూచుచుండెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బాధ, మౌనముతో ఆమె ఎంతో ప్రభావితమయ్యెను. హ్రజత్ హంజ రజియల్లాహు అన్హు అరణ్య వేట నుండి తిరిగి రాగానే ఆ బానిస హ్రజత్ హంజతో ఇట్లనెను. మీ అన్న కుమారున్ని అబూజహల్ చాలా దూషించినాడు. కాని హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుగా పూర్తి మౌనము పాటించిరి. హ్రజత్ హంజ ముస్లిం కాకుండిరి. కాని చాలా మంచి స్వభావము గలవారై యుండిరి. హ్రజత్ హంజ ఈ సంఘటన వినగానే అప్పుడే నేరుగా ఖానా కాబా వైపు వెళ్లిరి. అక్కడ అబూజహల్ కూర్చొని యుండెను. వారు అతని తలపై బాణముతో కొట్టిరి. అబూజహల్నుద్దేశించి ఇట్లనిరి. నేనిప్పుడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును స్వీకరించుచున్నాను. ఉదయం నీవు అతన్ని అకారణముగా ఎందుకు దూషించినావు. ఎందుకనగా అతడు తిరిగి సమాధానము ఇవ్వనందుకేనా ? వీరుడవైనచో ఇప్పుడు నా దెబ్బకు సమాధానమివ్వుము. అబూజహల్ జగడము మొదలైనచో దీని పరిణామం భయంకరముగా వెలువడుననే ఆలోచనతో చాకచక్యముగా వ్యవహరించుచు వారితో ఇట్లనెను. నేను క్రూరముగా వ్యవహరించినాను. ఇతని అన్న కుమారున్ని దూషించినాను. ఇక ఈ విషయమును ఇక్కడితో వదిలివేయండి! *(సీరత్ ఇబ్నె హష్షామ్: సంఉటి 1 పుట 311)*

గౌ॥ శ్రో॥ గ్రమించినచో ఈ సంఘటనలో నేటి కాలములో ముస్లిముల కొరకు ఒక పెద్ద ఉపదేశము గలదు. ఇస్లాం బద్ధ శత్రువు దూషించుచుండెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనము పాటించిరి. వారి బాధాకరమైన మౌనము ఫలితమిచ్చెను. ఈ బాధాకరమైన మౌనము హ్రజత్ హంజ రజియల్లాహు అన్హుకు తెలియగా వారు ఇస్లాంలో చేరిరి.

గౌ॥ శ్రో॥ నేటి యుగంలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే ఆదర్శమును పాటించవలసిన అవసరమున్నది. ఏదేని దేశములో లేదా ఏదేని ప్రాంతములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అభ్యంతరకర వ్యాసము లేదా చిత్రపటము ముద్రించినచో ముస్లిములు రసూలె కరీం సల్లం పవిత్ర ఆదర్శము ప్రకారము మౌనము పాటించుము. దీనికి సమాధానముగా అధికాధికముగా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 08 JUN 2023 Issue No. 23.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వ్యాసములను వ్రాసి, సమావేశములను నిర్వహించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన కోణములను వ్యక్తపరచవలెను. తద్వారా నిస్పక్షపాత వ్యక్తులు ప్రభావితమగుదురు. అవమానితులకు వ్యతిరేకంగా పిలుపునిచ్చుచు నిరసన తెలుపుదురు. ఇదే పద్ధతిని అహ్మదియ్య జమాఅత్ అవలంభించుచున్నది. ఇందుకు అనుకూల ఫలితములు వెలువడుచున్నవి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మా ప్రతిస్పందన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, ఆదర్శము స్పష్టముగా ముందుకొచ్చేటట్లు సదా ఇట్లు యుండును, ఇట్లే యుండవలెను. పవిత్ర ఖుర్ఆన్ బోధన స్పష్టముగా ముందుకు రావలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వముపై అపవిత్ర దాడులను చూచి విధ్వంస కార్యక్రమాలు చేసే బదులు మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు అతనితో సహాయము యాచించువారము కావలెను."

*(ఖుత్బా జుమా 10 ఫిబ్రవరి 2006)*

గౌ॥ శ్రో॥ ఒక అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. ఒక రోజు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాబా సమీపములో నిలబడి నమాజ్ చదువుచుండిరి. ఖురైష్ అవిశ్వాసుల ఒక సముహము దగ్గరలోనే సమావేశము నిర్వహించుకొని కూర్చొని యుండిరి. వారిలో ఒకడిట్లనెను. ఒంటె మలినము, పేడతో కూడిన పేగులను ముహమ్మద్ సల్లం రెండు భుజములపై అతడు సాష్టాంగములో యుండగా పెట్టుము. ఒక క్రూరుడైన అవిశ్వాసుడు వెళ్లి, పేగులను తీసుకొచ్చి వారి భుజములపై పెట్టెను. మన యజమాని సాష్టాంగములోనే యుండిపోయిరి. మక్కా అవిశ్వాసులు హాస్యించడం మొదలు పెట్టిరి. హాస్యము వలన వారు ఒకరు మరొకరిపై పడుచుండిరి. ఈ దృశ్యమును చూచి ఎవరో ఒకరు వెళ్లి హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హునకు తెలిపిరి. వారు పరుగెత్తుకుంటూ వచ్చిరి. ఆ పేగులను వారి భుజముపై నుండి తొలగించిరి. రసూలె కరీం సల్లం నమాజ్ ముగించుకొని ఇట్లనిరి. اَللّٰھُمَّ عَلَیۡکَ بِقُرَیۡشٍ اَللّٰھُمَّ عَلَیۡکَ بِقُرَیۡشٍ ఓ అల్లాహ్! నీవే ఖురైష్‌నకు గుణపాఠము చెప్పుము, నీవే ఖురైష్‌నకు గుణపాఠము చెప్పుము. అనంతరం పేరు పేరున ఇట్లనిరి. ఓ అల్లాహ్! ఉమర్ బిన్ హష్షామ్, అత్బ బిన్ రబీ, షైబ బిన్ రబీ, వలీద్ బిన్ అత్బ, అమీర్ బిన్ హలఫ్, అఖ్బ బిన్ అబీ ముయీత్, అమ్మారహ్ బిన్ వలీద్‌నకు గుణపాఠము నేర్పుము. హజ్రత్ అబ్దుల్లాహ్ ఇట్లు తెలిపిరి. అల్లాహ్ సాక్ష్యము! బదర్ మైదానములో వీరందరిని హతమగుచుండగా చూచితిని. అనంతరం బదర్ మైదానములో ఒక బొంద త్రవ్వి ఈడ్చుకెళ్లి పడవేయడం జరిగినది. బావివారు శాపగ్రహీతులని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి.

*(సహీ బుఖారి కితాబుస్సలాత్ బాబుల్ మర్అతి తతరిహు అనిల్ ముసల్లా)*

గౌ॥శ్రో॥ అల్లాహ్ తఆలా తన ప్రియుని కొరకు అందరికంటే ఎక్కువ ప్రకోపము కలిగియుండెను, యున్నాడు. ప్రవక్త అవమానితున్ని ఎప్పుడు, ఎలా అంతము చేయాలో అతనికి బాగా తెలుసు. అల్లాహ్ కార్యమును ముస్లిములు అల్లాహ్‌కే అప్పగించవలెను. తమ చేతులలోకి తీసుకోకూడదు. తమ చేతులలో తీసుకున్నచో దీని దుష్పరిణామాలు నేటి యుగంలో వెలువడునట్లే వెలువడును.

గౌ॥శ్రో॥ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించి పది సం॥లు గడిచిన తరువాత మక్కా వాసుల వ్యతిరేకత, అవమానములు రోజు రోజుకు పెరుగుచున్నందున ఇస్లాం ప్రచారము కొరకు తాయిఫ్ వెళ్లాలని వారు సల్లం నిర్ణయించిరి. ఈ ప్రాంతము మక్కా నుండి దక్షిణ ఉత్తరము వైపు 40 మైళ్ల దూరాన యున్నది. మే లేదా జూన్ 619లో వారక్కడికి వెళ్లిరి. 10 రోజులు విడిది చేసిరి. తాయిఫ్ నివాసులు కూడ ఘోర అవమానకరంగా వ్యవహరించిరి. అక్కడి నాయకుడు అబ్ద్ యాలీల్ (ఇబ్నె అబ్ద్ యాలీల్) నగర దుర్మార్గులను వారిని తరిమెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నగరము నుండి బయలు దేరిన తరువాత ఆ దుర్మార్గులు వారిపై రాళ్ల వర్షం కురిపించిరి. తద్వారా వారి శరీరము మొత్తం కర్తసిక్తమయ్యెను. 3 మైళ్ల వరకు ఆ

ఓ ముహమ్మద్! నీవు కోరినచో నేను ఈ అఖ్షబీన్ పర్వతముతో వీరిని నలిపివేయుదును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తాయిఫ్ ప్రజలకు శిక్ష ఇప్పించదలచినచో లేదా నాశనము చేయదలచినచో అవును వీరి అవమానములు క్షమార్హం కానందున వీరిని నలిపి వేయుమని వెంటనే అనేవారు.

కాని బాధాకరమైన స్థితిలో కూడ దయాసాగరులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పర్వతముల దేవదూతకు ఇట్లు సమాధానమిచ్చెను.

بَلۡ اَرۡجُوۡا اَنۡ یُّخۡرِجَ اللّٰہُ مِنۡ اَصۡلَابِہِمۡ مَنۡ یَّعۡبُدُ اللّٰہَ وَحۡدَہٗ لَا شَرِیۡکَ بِہٖ شَیۡئًا

అనగా ఈ అవమానములు చేసినను వీరిని హతమార్చకూడదు. ఏకైక అల్లాహ్‌ను ఆరాధించు, ఎవరిని అతని వెంట జతచేయని వారిని వీరి సంతానములో అల్లాహ్ పుట్టించునని నేను ఆశించుచున్నాను.

హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసి ఏడు సం॥లు గడుచుచుండెను. జమాదివుస్సాని హిజ్రి (క్రీ॥శ॥అక్టోబర్ 628)లో నజద్ ప్రాంతములో ఘత్ఫాన్, బనూ సాలబ తెగవారు ముస్లిములపై దాడికి సన్నాహాలు చేయుచున్నారని వారికి సమాచారం అందినది. ఈ సంభవించే దాడిని నివారించుటకు కొన్ని వందల అనుచరులతో కలిసి నజద్ వైపు బయలు దేరిరి. ఘత్ఫాన్ తెగవారు భయపడి పారిపోయిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా తిరిగి వచ్చుచుండగా మార్గమధ్యలో ఒక నీడ గల వృక్షము క్రింద విశ్రాంతి పొందుటకు వారు విడిది చేసిరి, ఖడ్గమును వృక్షమునకు వేలాడదీసిరి. అనుచరులు కూడ వివిధ వృక్షముల క్రింద విశ్రాంతి తీసుకొనసాగిరి. ఇంతలోనే ఒక శత్రువు వచ్చి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గము పట్టుకొని వారిని నిద్ర లేపి "మన్ మఅక మిన్నీ" నాతో నిన్నెవరు రక్షించునని అడిగెను. "అల్లాహ్" అని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి. ఇది వినగానే ఖడ్గము అతని చేతి నుండి పడిపోయెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గము చేతపట్టుకొని ఆ అమర్యాద శత్రువును ఇప్పుడు నాతో నిన్నెవరు రక్షించునని అడిగిరి. అతడు భయపడి మీరే నన్ను కరుణించగలరని అనెను. అల్లాహ్ తఆలా తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హులు లేరని, నేను అల్లాహ్ తఆలా ప్రవక్తనని నీవు సాక్ష్యమిచ్చుచున్నావా అని అడిగిరి. ఆ అమర్యాద శత్రువు ఇట్లు సమాధానమిచ్చెను. లేదు, ఇక ముందు నేనెన్నడు మీతో యుద్ధము చేయనని వాగ్దానము చేయుచున్నాను. దయాసాగరులు ఆ అమర్యాద శత్రవునకు స్వాతంత్రము ప్రసాదించిరి. అతడు తన మిత్రులతో కలిసి నేను ప్రపంచములో అందరి కంటే గొప్ప శత్రువు వద్ద నుండి వచ్చుచున్నానని చెప్పెను. *(బుఖారి కితాబుల్ మఘాజీ బాబ్ ఘజ్వ జాతురిఖా)*

గౌ॥శ్రో॥ ప్రపంచములోని ప్రతి చట్టము ప్రకారము మరణ దాడి చేయువారందరి శిక్ష మరణ శిక్షయే. కాని సయ్యద్నా ముహమ్మద్ సల్లం ఇటువంటి ఘోర నేరమునకు పాల్పడిన అవమానితున్ని కూడ క్షమించి ఒక ఆదర్శము, ఉదాహరణ నెలకొల్పిరి. ప్రవక్త అవమానము పేరున హత్య, రక్త పాత మాటలు మాట్లాడే ముస్లిములు దీనితో గుణపాఠము నేర్చుకోవలెను. ప్రవక్త కాలములో పెద్ద పెద్ద ప్రవక్త అవమానితులలో ఒక వ్యక్తి సమామ బిన్ ఉసాల్ యుండెను. ఇతడు యమామా నివాసి. బనూహనీఫ తెగలో ప్రముఖ నాయకుడు. సదా అమాయక ముస్లిములను హతమార్చుచుండేవాడు. ఒక సారి ముస్లిములు అతన్ని బంధించుటలో సఫలమైరి. నబీ కరీం సల్లం ఆ కాల సాంప్రదాయం ప్రకారము మస్జిద్ నబ్వీ ఆవరణలో ఒక దూలమునకు కట్టివేసి బంధించిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు ఉదయం నమాజ్ సమయమున సమామా దగ్గరికి వెళ్లేవారు. యోగక్షేమాలు అడిగిన తరువాత "సమామా ఇప్పుడు నీ ఆలోచన ఏమిటి" అనేవారు. సమామా ఇట్లు సమాధానమిచ్చేవారు. "ఓ ముహమ్మద్ (సల్లం) నాపై హత్యారోపణలు యున్నందున మీరు నన్ను హతమార్చినచో ఇందుకు మీకు హక్కు గలదు. కాని మీరు ఉపకారము చేసినచో నన్ను కృతజ్ఞునిగా పొందెదరు. మీరు పరిహారము తీసుకోదలచినచో నేను పరిహారము ఇచ్చుటకు సిద్ధముగా యున్నాను. మూడు రోజుల వరకు ఇదే ప్రశ్నోత్తరములు జరిగెను. మూడవ రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా అనుచరులను ఇట్లు ఆదేశించిరి. "సమామాను విప్పి వదిలిపెట్టండి!" అనుచరలు వెంటనే విడిచిపెట్టిరి. సమామా త్వర త్వరగా మస్జిద్ నుండి వెళ్లిపోయెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz